ఆదివారం

ప్రజాశక్తి

ఫిబ్రవరి 1, 2004



అలుపెరుగని పోరాట స్ఫూర్తి

పాలనాదక్షుడు జ్యోతిబాసు

హ్యాపీ బర్త్‌డే

(1-2-2004నుండి 7-2-2004వరకు)

వి. ధాత్రి
1సం॥,2. 2. 2003
ప్రగతి-రామిరెడ్డి
అనంతపురం

ఎస్. చైతన్య
7సం॥,2. 2.1997
వరలక్ష్మి-శ్రీనివాస్
పెద్దాపురం-తూ॥గో

కె. వినయ్
6సం॥, 5.2.1998
చంద్ర-లోకేష్
కృష్ణానగర్-హైదరాబాద్

కె. శిల్ప
8సం॥,6. 2. 1996
మాధవి-బిక్షపతిగౌడ్
కల్వకుర్తి-మ॥నగర్

గణేష్‌కుమార్
1సం॥, 7-2-2003
లక్ష్మి-లక్ష్మణ్
అజ్జకొల్లు-మ॥నగర్

పూజ
1సం॥, 2003
లలిత-దానయ్య
కాచారం-రంగారెడ్డి



శేషగిరిరావు
సుధారాణి-నర్సింహం

కె. వెంకటకార్తీక్
సుందరిరాములు-గాలెయ్య
యర్రగొండపాలెం-ప్రకాశం

పి. సూర్యపద్మని
8సం॥, 1996
సుబ్బలక్ష్మి-దొరయ్యనాయుడు
కొత్తపేట-తూ॥గో

బి. నిఖితనాయక్
3సం॥,2001
భారతి-రాందాస్
బయ్యారం-ఖమ్మం

కార్తిక్
1సం॥,2003
సుజాత-కుమార్
శ్రీరాంనగర్-కర్నూల్

దివ్యజ్యోతి
3సం॥, 2001
జయలక్ష్మి-వెంకటేష్
తాళ్లపల్లి-రంగారెడ్డి

లీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి,
ఆదివారం అనుబంధం

ఆసక్తికరం

కామెంట్రీ కథ ఈ వారం కవర్ స్టోరీ ఆసక్తికరంగా సాగింది. సామాన్య ప్రజానీకానికి సైతం క్రికెట్‌పై అవగాహన కలిగేలా చేస్తున్న కామెంటేటర్ల గురించి చక్కటి సమాచారాన్ని ఈ వ్యాసం అందించింది. అసాధారణ ప్రతిభాపాటవంతో ఆకర్షణీయమైన కంఠస్వరంతో శ్రోతల్ని, ప్రేక్షకుల్ని రంజింప చేస్తున్న కామెంటేటర్ల సేవలు కొనియాడ తగినవి. కళాసాహితిలో ఉర్దూకవి కైఫీ అజ్మీ జీవిత విశేషాలు బాగున్నాయి. కమ్యూనిజంతో ప్రభావితుడై కడదాకా కొనసాగి, సినిమాల్లో మంచి గీతాలు రాయటమే కాకుండా ఉర్దూ సాహిత్యసింధువుగా అలరారిన కైఫీ అజ్మీ చిరస్మరణీయుడు.

– మంకు శ్రీను, కొవ్వూరు, ప.గో.జిల్లా

అర్థం కాలేదు

డా॥ కె.ఎల్.వి.ప్రసాద్‌గారి ఈ వారం కథ 'జీవితం' అస్పష్టంగా వుంది. రచయిత ఈ కథ ద్వారా చెప్పదలచుకొన్న ఉద్దేశం బయటపడలేదు. కథనం రక్తి కట్టలేదు. స్నేహితులను గుర్తు చేసుకుంటూ ముగించిన కథలో కథానాయకుడు సీతను ఎప్పుడు పెళ్ళి చేసుకొన్నాడో అర్థం కాలేదు.

– షేక్ ఆలీవలి, మొగల్తూరు, ప.గో.జిల్లా

జీవనశైలి బాగుంది

18-1-2004 సంచికలో జీవనశైలి శీర్షికన 'నకిలీ'ల బారిన పడి ప్రజలు ఎలా నష్టపోతున్నారో చక్కగా వివరించారు. నకిలీ మందులు, నకిలీ పాలు వంటి వాటితో ప్రజారోగ్యం దెబ్బతింటుంది. నకిలీ కరెన్సీ నోట్లు, నకిలీ స్టాంపులతో ఎందరో అమాయకులు నష్టపోతున్నారు. కాదేదీ నకిలీకనర్హం. ఈ నకిలీల బారి నుండి ప్రజలను రక్షించే వారే లేరా? ఖమ్మం జిల్లాలో పర్యాటక ప్రదేశాలైన భద్రాచలం, ఖమ్మం కోటల విశేషాలు, కిన్నెరసాని వన్యమృగ సంరక్షణ కేంద్రం, మొదలైన వాటి గురించి తెలుసుకున్నాం. హాస్యానికి సంబంధించిన కథలు, జోక్స్ ప్రవేశపెట్టాలని నా మనవి.

– సరికొండ శ్రీనివాసరాజు, మిర్యాలగూడ

అభినందనలు



18 జనవరి 2004 ఆదివారం ప్రజాశక్తి అనుబంధంలో రియల్ స్టోరీ శీర్షికన ప్రచురించిన 'సరిహద్దులు దాటిన ప్రేమ' ప్రేమ ఫలించి, ప్రేమికులు ప్రేమను జయించటం చూస్తుంటే ఆ ప్రేమే ఈ ప్రేమికులకు సలాం కొట్టి గులాం అయ్యే విధంగా వుంది. ఇంతమంచి శీర్షిక మాకందించిన ప్రజాశక్తికి ఇవే నా అభివందనాలు.

– మేడూరి సత్యనారాయణ,
తిరువూరు, కృష్ణాజిల్లా.

కవితలు లేకపోవడం వెలితిగా ఉంది

జనవరి 18, 2004 ఆదివారం ప్రజాశక్తిలో కవితలు ప్రచురించనందున పత్రికలో ఏదో లోపం కొట్టొచ్చినట్లు కనపడింది. పత్రికకు కార్టూన్లు, కథలు ఎంత ముఖ్యమో కవితలు కూడా అంతే ముఖ్యం. కవితలు పాఠకుల మెదళ్ళలో దూరి ఆలోచనా తరంగాల్ని నిద్రలేపి సాహిత్య సామాజిక మానవతా విలువలతో పాటు బాధ్యతలను గుర్తు చేస్తాయి. కాబట్టి ఈ ప్రాముఖ్యతను గుర్తించి కవితలకు తగు ప్రాధాన్యతనిస్తారని మనవి.

– జి. ఆర్. కుర్మే, ఆదిలాబాద్.

భద్రాద్రి గురించి తెలిసింది



భద్రాద్రి రాముడు కొలువు దీరిన ఖమ్మం జిల్లా గురించి ఈ వారం ఆదివారం ప్రజాశక్తిలో చదివాము. అందమైన అరణ్యాలతో ప్రకృతి మాతను దర్శింపజేసే అనేక సందర్శనీయ ప్రదేశాలు ఈ జిల్లాలోనే ఉండటం విశేషం. ప్రేమకు కులం, మతం, ప్రాంతం, దేశం, ఏదీ అడ్డుకాదని నిరూపించిన రియల్ స్టోరీ చాలా బాగుంది.

– బట్టా రామకృష్ణ, సౌత్‌మోపూరు,
నెల్లూరు జిల్లా.

18 జనవరి 2004 ఆదివారం అనుబంధంలో టూరిస్ట్‌గైడ్‌లో ఖమ్మం జిల్లా సమాచారంతో వచ్చిన టూరిస్ట్‌గైడ్ బాగుంది. ఆ సంగతులను చదివిన తరువాత జీవితంలో ఒక్క మారు చూడాలనిపించేట్లుగా వుంది. 'నకిలీ! నకిలీ!' జీవనశైలి శీర్షికలో ప్రచురించిన వ్యాసంలో అటువంటి నకిలీలను అరికట్టాలంటే ప్రజలు, తమ బాధ్యతగా ఎటువంటి నిర్ణయాల్ని తీసుకోవాలో రచయిత చెప్పివుంటే బాగుండేది. బాలల కథలు బాగుంటున్నాయి.

– కొప్పల కాశీవిశ్వేశ్వరరావు,
మర్రిపాలెం, విశాఖజిల్లా

మనలో మాట

తెలివైనవాడు

తెలివిగలవాడే సంపాదించుకుంటాడు.. అమెరికాలో బిల్‌గేట్స్ సంపాదించుకోవడంలేదా? మా బాస్ కూడా ఆయన్నే ఆదర్శంగా తీసుకుని, ఎంతో కష్టపడి సంపాదించుకుంటున్నాడు.. వీళ్ళకెందుకు కడుపుమంట? ఫ్రెండ్ గగ్గోలు పెడుతున్నాడు...

ఎవరో ఎవరి మీదో మండుతుంటే నీకెందుకు అంత కోపం అడిగాన్నేను.

ఈ ప్రపంచం మారిపోయింది.. ఇదివరకటి లాగా ఇప్పుడు శారీరక శ్రమతోనే అన్నీ సంపాదించలేరు. తెలివైనవాడే ముందుకు దూసుకుపోతాడు. ఫ్రెండ్ థియరీ మొదలుపెట్టాడు..

అవినీతిపై పోరాడమని అందరూ పిలుపునిస్తారు. వారి అవినీతిపై ఎవరైనా పోరాడితే మాత్రం మండిపడతారు.. ఇది లోకం నీతి.. రీతి...

ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్నది సామెత.. పాత కాలంలో పులికి ఇచ్చిన హామీకి అనుగుణంగా ఆవు ఇంటికి వెళ్ళి తన దూడకు పాలిచ్చి తిరిగి పులికి ఆహారం అయ్యేందుకు అడవికి తిరిగి వస్తుంది.. అది పాత కాలం...

ఇది ఆధునిక యుగం.... సర్వం కంప్యూటర్ల మయం... అన్నీ కంప్యూటర్లతోనే ఈ రోజుల్లో కూడా పాతకాలం నాటి ఆవులు ఉంటాయనుకోరాదు...

అలా ఉంటాయని ఎవరైనా నమ్మితే వట్టి అమాయకుడే అనుకోవాలి.. ఈనాటి ఆవులు దూడలను కూడా తమతో పాటే తీసుకువెళుతున్నాయి. పాతకాలం ఆవులు తమ దూడలకు నీతీ, నిజాయితీ బోధిస్తే ఈనాటి ఆవులు అన్యాయాలు, అక్రమాలు నేర్పుతున్నాయి.... ఇది ఈనాటి నీతి...

పువ్వు పుట్టగనే పరిమళిస్తుందన్నట్లుగా చదువుకునే నాడే గురువుకు ఎగనామం పెట్టేవాళ్ళు ఎక్కువయ్యేరు... ఇక అటువంటి వాళ్ళు ప్రజాజీవితంలోకి ప్రవేశిస్తే ఆ ప్రజలను ఎవరు కాపాడతారు? కాపాడేవారు ఉన్నారు....

ఇక్కడా కొన్ని మంచి ఆవులుంటాయి... అవి పాతకాలం నాటివిగానే ఎంతో నిజాయితీగా వ్యవహరిస్తాయి... ఇదిగో ఇట్లాంటి ఆవులే చేలను మేసే ఆవులను ఎదిరిస్తాయి... బుద్ధి చెబుతాయి....

అట్లాంటి వారెవరో మీ బాస్ అక్రమ ఆస్తులను వెలికి తీస్తున్నారేమో? అన్నాన్నేను ఫ్రెండ్‌తో... అదేం కాదు నిజంగా మంచి ఆవుల్లాంటి వారు మా బాస్ ఆస్తులను వెలికితీసినా అంత బాధ ఉండేది కాదు... వాళ్ళూ మా బాస్ లాంటి వాళ్ళే... అని నాలుక్కరుచుకున్నాడు ఫ్రెండ్.....

ఏదయినా మంచికే జరుగుతోంది... అరెకరాల ఆసామి ఇరవై ఏళ్ళలో వంద కోట్లు ఎలా సంపాదించాడు? రాజకీయం తప్ప ఎటువంటి ఉద్యోగం లేకుండా...

నిరంతరం అవినీతి గురించి ఉపన్యాసాలు దంచడం కంటే ఇటువంటి అక్రమాలు కొన్నైనా వెలికితీస్తే అక్రమార్కుల భాగోతం ప్రపంచానికి తెలుస్తుంది దీని ద్వారా అయినా భవిష్యత్‌లో తయారయ్యే అక్రమార్కులు బుద్ధిగా ఉంటారేమో?...

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం...	. . . 4
ఔరా!	. . . 5
కవర్ స్టోరీ	. . . 6
బాలల కథ	. . . 11
బాలనేస్తాలు	. . . 12
ఇంతిసంగతులు	. . . 16
కచేరి	. . . 17
జీవనశైలి	. . . 18
ఆరోగ్యం	. . . 19
పుస్తక పరిచయం	. . . 20
న్యాయసలహాలు	. . . 24

ఇంకా...



సంపద సృష్టి ఫలం

కథ ... 9



వినిపించని విజేత

రియల్‌స్టోరీ... 14, 15

బయటకు కనిపించని గాయాలు - చికిత్స

ఆరోగ్యం . . . 19

అబ్బురపరిచే బెలూం గుహలు

టూరిస్ట్ గైడ్ . . . 21

ఇక అంతా మంచినీళ్ళప్రాయమే!

ఇంటర్వ్యూకు వెళ్ళాలంటే ఇంగ్లీష్!
ఇ-మెయిల్ పంపాలంటే ఇంగ్లీష్!
కంప్యూటర్ నేర్చుకోవాలంటే ఇంగ్లీష్!
కాంపిటెటివ్ ఎక్జామ్స్ వ్రాయాలంటే ఇంగ్లీష్!
విదేశాలకు వెళ్ళాలంటే ఇంగ్లీష్!
ఎక్కడ చూసినా ఇంగ్లీష్.. ఇంగ్లీష్.. ఇంగ్లీష్..

"నేనూ ఎన్నో విధాల ప్రయత్నించి చూసాను. కాని నేను మాత్రం ఇంగ్లీషులో సరిగ్గా మాట్లాడలేకపోతున్నాను. ఏదైనా తప్పుగా మాట్లాడేస్తానేమో అని భయంగా వున్నది".

ఇదేనా మీ ప్రాబ్లమ్...? NO PROBLEM !

మీచేత సరళంగా ఇంగ్లీషులో మాట్లాడించటానికి సులభమైన ఫార్ములా కనిపెట్టాం. అవును, **'స్పీచ్ జనరేటింగు ఫార్ములా' SGF™** పద్ధతిలో మేము తయారుచేసిన **స్పోకన్ ఇంగ్లీష్ ట్రైనింగ్ కోర్స్** పాఠాలను రోజూ అరగంట చదివి ప్రాక్టీసు చేస్తే చాలు.

వ్యాకరణ దోషం లేకుండా వాక్యాలను రూపొందించి వ్రాయటం నేర్చుకొని ఇంగ్లీషులో తడబడకుండా సరళంగా మాట్లాడటానికి మీవల్ల అవుతుంది. ఇప్పటికే **15** లక్షల మంది ఈ శిక్షణ ద్వారా ఫలితం పొందారు.

ఇంకా ఏంటి ఆలోచిస్తున్నారు?

వెంటనే క్రింద వున్న కూపను పూర్తిచేసి పంపండి. కోర్సు పాఠాలు **V.P.P.** ద్వారా మీ ఇంటిని వెతుక్కుంటూ వస్తాయి. పోస్టమేన్ వద్ద **రూ.395/-** చెల్లించి పాఠాలను తీసుకోండి.

ప్రతిరోజూ అరగంట పాఠాలు చదివి ప్రాక్టీసు చెయ్యండి, ఇంగ్లీషులో గడగడమని మాట్లాడండి.

ఇదిగో కూపన్

Yes, నేను అరగంట సమయం కేటాయించి ఇంగ్లీషు నేర్చుకోవాలని ఆశిస్తున్నాను. నాకు కోర్సు పాఠాలను **V.P.P.** ద్వారా వెంటనే పంపండి. పోస్టుమేన్ వద్ద **రూ.395/-** చెల్లించి తీసుకుంటాను.

పేరు: ....

చిరునామా: ....

....

.... PIN ....

పాఠాలతో పాటు 416 పేజీల ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీ ఉచితంగా పొందండి.

VIVEKANANDA INSTITUTE

9 (T), Madley Road, T.Nagar, Chennai - 600 017.

PSKT

వివేకానంద ఇన్‌స్టిట్యూట్
స్పోకన్ ఇంగ్లీష్ ట్రైనింగ్ కోర్స్
ఇక ఇంగ్లీష్ మంచినీళ్ళప్రాయమే!

06/TEL/03/NAGA

వివేకానంద ఇన్‌స్టిట్యూట్‌యొక్క ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: HYDERABAD: (•S.R.NAGAR ☎23714330. •MEHDIPATNAM ☎ 55585223. •DILSUKHNAGAR ☎24044352. •KUKATPALLY ☎ 55341431. •VANASTHALI PURAM ☎24122464) •RAJAHMUNDRY ☎2422003. •KHAMMAM ☎227698. •KAKINADA☎2386638. •VIJAYAWADA ☎ 2630053. •THIRUPATI ☎2252878. •CUDDAPAH ☎224445. •KURNOOL ☎228770. •NELLORE☎2327702. •GUNTUR ☎2238541. •VISAKHAPATNAM☎2738892. •NIZAMABAD☎235767. •BHIMAVARAM☎229125. •KARIMNAGAR☎2234883. •WARANGAL☎ 2578946. •MIRYALGUDA☎230130. •ANANTAPUR.


ప్రపంచ బ్యాంకు
మీరు సోనియాకు బానిసలు... గులాంలు...

కార్టూన్ కదంబం


ఏయ్! ఈ లైట్ వేసింది ఎవరు?
జూదేవ్
తెహల్కా
భారత్ వెలిగిపోతోంది. బిజెపి


ఎవరు గెలిస్తే వాళ్లకే ఓటేస్తానన్నాను
బహిరంగ సభల్లో వాజ్‌పేయి సోనియాలకు ఖడ్గాల బహూకరణ
నారు

ఔరా!

నిజంగా మద్యాంధ్రప్రదేశ్ మనదే

ఆంధ్రప్రదేశ్ అనేకరంగాల్లో దేశంలో అగ్రభాగాన ఉన్నదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు తరచూ ఊదరగొడుతుంటారు. ఆయన చెబుతున్నట్లుగా పారిశ్రామిక, వ్యవసాయిక, ఉపాధిరంగాల్లో ముందడుగు వేయకపోయినా మందుబాబుల సంఖ్యలో, మద్యం అమ్మకాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్ అని ఇటీవల జరిపిన ఒక సర్వేలో తేలింది. దేశంలో మందుబాబులు తాగుతున్న విస్కీలో దక్షిణాది రాష్ట్రాలు 43 శాతం, ఉత్తరాది రాష్ట్రాలు 25 శాతం వినియోగిస్తున్నాయట. దేశం మొత్తమ్మీద విస్కీ రిటైల్ అమ్మకాల విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్ ఒకటవ స్థానంలో, పంజాబ్ ద్వితీయ స్థానంలో ఉన్నాయట. అయితే పర్యాటకులకు స్వర్గధామంలా ఉన్న గోవా 18, కేరళ 19వ స్థానం పొందాయట. ఔరా?!

బ్రాండ్ అంబాసిడర్లు రద్దు!

ఇంతవరకు అంబాసిడర్ కార్లకు బ్రాండ్ అంబాసిడర్లుగా మంత్రులు, అధికారులే అనధికారికంగా వ్యవహరిస్తున్నారు! మరి అధికార వాహనాలంటే అంబాసిడర్ కార్లే కదా?! అయితే ఈ సంప్రదాయాన్ని మార్చాలని ఢిల్లీలో షీలాదీక్షిత్ నేతృత్వాన కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం నిర్ణయించిందట! తన మంత్రివర్గ సహచరులందరికీ లేటెస్ట్‌గా మార్కెట్‌కు వచ్చిన మెర్సిడెస్ బెంజ్ లేదా హోండా ఎకార్డ్ స్థాయికి తగ్గని కార్లు సమకూర్చాలని ఆ ప్రభుత్వం భావిస్తోందట. అంబాసిడర్లు కార్లను ప్రతి ఏటా మార్చాల్సివస్తోంది, అదే ఈ కొత్త బెంజ్ కార్లయితే ఏళ్ళ తరబడి వాడుకోవచ్చని వాదిస్తున్నారట! ఈ కొత్తబ్రాండు కార్లు శుద్ధ దండుగ అని ప్రతిపక్షం అంటోందట. ఎవరి వాదన ఏదైనా ఢిల్లీ మంత్రివర్గం నిర్ణయాన్ని కేంద్ర ఆర్థికశాఖ ఆమోదిస్తేనే అమలులోకి వస్తుందట! వారేమి నిర్ణయిస్తారో?

మెరుపులేని తారలు

ఒక్క సినిమాలో నటించినా సినిమాతారలకు మెరుపులు ఎక్కువ. వారు బయటకు వెళితే ప్రజలు వేలంవెర్రిగా చూస్తారు. ప్రభుత్వ కార్యాలయాలకు ఏదైనా పనిమీద వెళ్ళినా అధికారులు బాగానే మర్యాద చేస్తారు. కాని స్టేజీ నటులు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించినా వారిని ఎవరూ పట్టించుకోరు. గుర్తించరు. ఇదే అనుభవం మహారాష్ట్రలో ప్రముఖ స్టేజీనటులు మోహన్‌జోషి, ప్రశాంత దామ్లేలకు ఎదురైంది. వీరిద్దరూ స్టేజీ నటులుగా జాతీయ, అంతర్జాతయస్థాయిలో పేరుపొందినవారు. ఇటీవల ఒక డ్రామా ఉత్సవానికి సినిమాటోగ్రఫీ మంత్రిని ఆహ్వానించేందుకు ముంబయిలోని సచివాలయానికి వెళ్ళిన ఈ ఇద్దరు నటులను కనీసం ఛాంబర్‌లో కూడా కూర్చోబెట్టకుండా సాధారణ ప్రజల మాదిరిగా ఆరుబయట వరుసలోనే నిలబెట్టేశారుట అధికారులు;! మరి వారేమీ సినిమా నటులు కాదుగా?!

దుబారా దేశం

ఆ దేశం విస్తీర్ణంలో పెద్దదే అయినా ప్రపంచజనాభాలో 4.5 శాతం మాత్రమే అక్కడ నివసిస్తున్నారు. కాని ప్రపంచంలో వినియోగవస్తువుల ప్రయివేటు వినియోగంలో ఆ దేశం వాటా 30 శాతమట! ఇంతకీ ఆ దేశం ఏదో తెలుసా? అదే అమెరికా. ప్రపంచాన్ని కొల్లగొట్టి సంపాదిస్తున్న డాలర్లను ఏంచేయాలో తెలియక వినియోగవస్తువులు, తిండికి అమెరికన్లు విపరీతంగా ఖర్చుచేస్తున్నారట. వరల్డ్‌వాచ్ ఇనిస్టిట్యూట్ జరిపిన సర్వే ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రపంచంలో దక్షిణాసియా జనాభా 22.4 శాతం. మరి ఈ దేశాల్లో వినియోగవస్తువులు, తిండికి పెట్టే ఖర్చు ఎంతో తెలుసా? ప్రపంచంలో పెట్టే ఖర్చులో ఈ దేశాల వాటా కేవలం 2 శాతమే?!

ఆయన వయస్సు తొంభై సంవత్సరాలు.
ఆరున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయానుభవం.
అర్ధ శతాబ్దం పాటు ప్రజాప్రతినిధిగా సేవ.
ముఖ్యమంత్రిగా ఇరవై మూడున్నర సంవత్సరాల రాటుతేలిన అనుభవం.
జీవితమంతా పోరాటాలమయం.
పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి అదీ కమ్యూనిస్టుపార్టీకి చెందిన నేత వరుసగా ఐదుసార్లు ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికైన అపూర్వ ప్రపంచరికార్డ్ ఆయన స్వంతం.
ముఖ్యమంత్రిగా తన పదవీకాలంలో దేశానికి పది మంది ప్రధానమంత్రులను చూశారు.
భారతదేశ కమ్యూనిస్టు నాయకుల్లో అగ్రశ్రేణికి చెందిన నేత.
అయినా ఆయనకు వ్యక్తిగతం అంటూ లేదు.
బాల్యం మినహా జీవితమంతా కమ్యూనిస్టుపార్టీకే అంకితం.
ఆయనే బెంగాల్ ప్రజల ప్రియతమ నేత జ్యోతిబాసు.

అలుపెరుగని పోరాట స్ఫూర్తి సేనాదక్షుడు జ్యోతిబాసు

ఇ.వి. బాలాజీ

బ్రిటిష్ సామ్రాజ్యవాదులను దేశం నుండి వెళ్ళగొట్టడానికి భారతీయులు సాగిస్తున్న స్వాతంత్ర్య పోరాటం ఉధృతంగా జరుగుతున్న రోజులవి. అయినా దేశంలోని అనేక సంపన్న కుటుంబాల నుండి యువతీ, యువకులు ఉన్నత చదువుల నిమిత్తం ముఖ్యంగా బార్ ఎట్ లా కోసం లండన్ వెళుతున్న రోజులు. అలా ఇండియా నుండి ఇంగ్లాండ్ వెళ్ళిన వారు రెండు స్రవంతులుగా చీలిపోయారు. జాతీయోద్యమంలో గాంధీ బాటన నడవాలని కొందరు, కాదు రష్యాలో లెనిన్ నాయకత్వాన సాధించిన అక్టోబర్ విప్లవం నుండి ఉత్తేజం పొంది భారత్‌లో కూడా సమసమాజాన్ని స్థాపించాలని కొందరు. జ్యోతిబాసు, భూపేష్‌గుప్తా వంటి వారు లండన్‌లోనే కమ్యూనిస్టుపార్టీలో సభ్యులయ్యారు. ఇందిరాగాంధీ, ఫిరోజ్‌గాంధీ కూడా ఆనాడు జ్యోతిబాసుతో పాటు లండన్‌లో విద్యనభ్యసించారు. ఉన్నత కుటుంబంలో పుట్టి, లండన్‌లో విద్యనభ్యసించిన జ్యోతిబాసు సుఖసంతోషాలతో జీవించడానికి ఎన్నో అవకాశాలు వచ్చినా అన్నింటినీ కాలదన్ని పీడిత జనావళి సేవకే అంకితమైన అలుపెరుగని కమ్యూనిస్టు. ఎటువంటి భేషజం లేకుండా ఆరున్నర దశాబ్దాలుగా సాధారణ జీవితాన్నే గడుపుతున్నారు. సాధారణంగా బూర్జువా పార్టీల్లో ఉన్నతస్థానానికి ఎదిగిన నాయకుల్లో ఉండే అవలక్షణాలేవీ జ్యోతిబాసుకు అంటలేదు. వయోభారం మీదపడినా, ప్రజలు వద్దంటున్నా పదవులు పట్టుకుని వేళ్ళాడే నాయకులున్న ఈ దేశంలో తనంతట తానుగా ముఖ్యమంత్రి పదవి నుండి వైదొలగి కొత్తతరానికి అవకాశం ఇచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచారు. విద్యార్థి దశలోనే అలవడిన కమ్యూనిస్టు క్రమశిక్షణను సడలనివ్వలేదు.

జ్యోతిబాసు కుటుంబం ప్రస్తుతం బాంగ్లాదేశ్‌లో ఉన్న నారాయణ్‌గంజ్ నుండి కలకత్తా వచ్చింది. డాక్టర్ నీలకంఠబాసు, హేమలతాబాసు దంపతులకు 1914 జులై 8న ఆయన జన్మించారు. కలకత్తాలో ధనికుల పిల్లలు మాత్రమే చదవగల పాఠశాల, కళాశాలలో గ్రాడ్యుయేషన్ వరకు చదివిన జ్యోతిబాసు బార్ ఎట్ లా కోసం లండన్ వెళ్లారు. అది బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశంలో జాతీయోద్యమం ఊపందుకుంటున్న తరుణం. ఈ ఉద్యమం బెంగాల్‌లో ముఖ్యపాత్ర పోషిస్తోంది. ఆ సమయంలో లండన్‌లో ఉన్న జ్యోతిబాసుకు రాజకీయాలతో సంబంధాలు ఏర్పడ్డాయి. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ స్టూడెంట్స్ ఇన్ గ్రేట్ బ్రిటన్‌లో సభ్యులైనారు. మొదట్లో వి.కె. కృష్ణమీనన్ నాయకత్వంలోని ఇండియన్ లీగ్‌లో సభ్యుడయ్యారు. 1939లో లీగ్ సభ్యత్వం వదులుకుని ఇంగ్లాండ్‌లోనే కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం తీసుకున్నారు. 1940లో ఇంగ్లాండ్ నుండి కలకత్తా వచ్చారు. న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నప్పటికీ ఆ వృత్తి చేయలేదు. కమ్యూనిస్టుపార్టీలో పూర్తికాలం కార్యకర్తగా కార్మిక సంఘాల కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అస్సాం, బెంగాల్ రాష్ట్రాల్లో రైల్వే కార్మికులను సంఘటితపరచడంలో జ్యోతిబాసు కీలక పాత్ర వహించారు. 1941-43 కాలంలో బెంగాల్, అస్సాం రైల్వే వర్కర్స్ యూని యన్‌కు కార్యదర్శిగా పనిచేశారు. అఖిల భారత రైల్వే కార్మికసమాఖ్యకు



బుద్ధదేవ్‌కి సూచనలు

మాజీ ప్రధానులతో....



ఉపాధ్యక్షులైనారు.

1946లో అవిభక్త బెంగాల్‌లో రైల్వే నియోజకవర్గం నుండి జ్యోతిబాసు కలకత్తా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ప్రముఖుడు ప్రొఫెసర్ హుమయూన్ కబీర్‌ను ఓడించి సంచలనం సృష్టించారు. అప్పటినుంచే ప్రజాప్రతినిధిగా ఆయన ప్రస్థానం మొదలైంది. స్వాతంత్ర్యానంతరం బెంగాల్ అసెంబ్లీలో సభ్యునిగా, ప్రతిపక్షనేతగా, ఉప ముఖ్యమంత్రిగా, ముఖ్యమంత్రిగా 2001 (1972-77 మినహా) వరకు కొనసాగారు.

1948లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించడంతో జ్యోతిబాసు అజ్ఞాతంలోకి వెళ్ళారు. కొంతకాలం తర్వాత పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసినా హైకోర్టు తీర్పు ఫలితంగా విడుదలయ్యారు. ఆనాటి పార్టీ దినపత్రిక 'స్వాధీనత' సంపాదకవర్గ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు.

1952లో బారానగర్ నియోజకవర్గంలో అప్పటి విద్యాశాఖమంత్రి హరీంద్రనాథ్‌చౌదరిని ఓడించి పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1957 బిసి రాయ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రతిపక్షనేతగా ఎన్నికయ్యారు. ఆ హోదాలో తనకు లభించే వేతనం, ఇతర సదుపాయాలను జ్యోతిబాసు నిరాకరించారు. ఆనాటి నుండి అసెంబ్లీలో ఆయన ఎంతగానో రాణించారు.

1947లో ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రకమిటీకి ఎన్నికై, 1953 నుండి 61 వరకు రాష్ట్రకమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 1953 నుండి సిపిఎంగా పునర్నిర్మాణం జరిగేవరకు పార్టీ జాతీయకార్యదర్శివర్గ సభ్యులుగా ఉన్నారు. సిపిఎం ఏర్పడిననాటి నుండి దాని పొలిట్‌బ్యూరో సభ్యునిగా, సిఐటియు ఉపాధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి పార్టీలో రివిజనిస్టులపై జరిపిన పోరాటంలో జ్యోతిబాసు కీలకపాత్ర పోషించారు. 1965లో సిపిఎం నాయకులంతా జైలులో ఉండగా జ్యోతిబాసు సంపాదకత్వంలో 'పీపుల్స్ డెమోక్రసి' పత్రిక వెలువడింది.

1960, 70 దశకాల్లో బెంగాల్‌లో జరిగిన అనేక ప్రజాపోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న జ్యోతిబాసు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ దాడులకు గురయ్యారు. ఆహారం కోసం, ట్రామ్ ఛార్జీల పెంపు

సూర్జిత్, ఎం.బి, ఇ.ఎమ్.ఎస్.లతో

1977లో దివిసీమ ఉప్పెన సందర్భంగా రాష్ట్రానికి వచ్చిన జ్యోతిబాసు

దలకు వ్యతిరేకంగా, రాష్ట్రంలో ఎటువంటి విచారణ లేకుండా జైళ్ళలో మగ్గుతున్న రాజకీయ ఖైదీల విడుదల కోసం జరిగిన పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారు.

1967వరకు బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా అపారమైన అనుభవం సంపాదించిన జ్యోతిబాసు అక్కడ ఏర్పడిన తొలి ఐక్యసంఘటన ప్రభుత్వం (1967 మరియు 1969)లో ఉపముఖ్య మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఐక్యసంఘటనలో సిపిఎం పెద్దపార్టీ అయినా ఐక్యత కోసం బంగ్లా కాంగ్రెస్ నాయకుడు అజయ్‌ముఖర్జీని ముఖ్యమంత్రిని చేయాల్సివచ్చింది. రెండుసార్లు ఏర్పడిన ఐక్యసంఘటన ప్రభుత్వాలు కాంగ్రెస్‌పార్టీ కుట్ర కారణంగా పడిపోయాయి. ఇక అప్పటినుండి కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు అంతులేకుండా పోయింది. 1972లో జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అర్ధఫాసిస్టు బీభత్సకాండ సాగించి, సైన్యం సాయంతో ఎన్నికలను రిగ్గింగ్ చేసి అధికారం హస్తగతం చేసుకుంది. తాను 1952 నుండి అవిచ్ఛిన్నంగా గెలుస్తూ వస్తున్న బారానగర్ నియోజకవర్గంలో పరిస్థితి పరిశీలించి వచ్చిన జ్యోతిబాసు ఎన్నికల పోటీనుండి వైదొలగుతున్నట్లు ప్రకటించారు. 1972-77 మధ్య సిద్ధార్థ శంకర్‌రే ముఖ్యమంత్రిగా బెంగాల్‌ను పరిపాలించిన కాంగ్రెస్‌పార్టీ దారుణమైన హత్యాకాండను సాగించింది. ఈ మారణకాండకు 1700కు పైగా సిపిఎం కార్యకర్తలు బలయ్యారు. బీభత్సకాండ కొనసాగిన ఐదు సంవత్సరాల కాలంలో తీవ్ర నిర్బంధాల నడుమ జ్యోతిబాసు, ప్రమోద్‌దాస్‌గుప్తా తదితర నాయకులు ఉద్యమాన్ని సమర్థవంతంగా నిలబెట్టగలిగారు. పార్టీ కార్యకర్తల అంతులేని త్యాగాల వల్ల 1977లో తొలిసారిగా పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో సిపిఎం నేతృత్వాన వామపక్షసంఘటన అధికారంలోకి వచ్చింది. కూటమిలో సిపిఎం స్వంతంగా పూర్తి మెజారిటీ సాధించినా అన్ని వామపక్షాలను మంత్రివర్గంలోకి తీసుకుని జ్యోతిబాసు ఎంతో చాకచక్యంగా, సమర్థవంతంగా పరిపాలన సాగించారు. 1960, 70 దశకాల్లో బెంగాల్‌లో సాగిన పోరాటాలు, నిర్బంధానికి వ్యతిరేకంగా పార్టీని నిలబెట్టిన తీరూ ఇంతటి ఘనవిజయానికి కారణమయ్యాయి. 1977 నుండి వరుసగా ఆరవసారి అక్కడ వామపక్షసంఘటన అధికారంలోకి వచ్చి రికార్డ్ సృష్టించింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలిరోజే ఆయన తన మంత్రివర్గ సహచరులతో ఈ విధంగా అన్నారు. "మనం మన కార్యక్రమాలను రైటర్స్ బిల్డింగ్స్ నుండి కాకుండా ప్రజల సహాయ,



పాలస్తీనా పోరాట యోధుడు యాసిర్ అరాఫత్‌తో



జాతివివక్షపై పోరాడిన నెల్సన్ మండేలాతో

జననం: 1914 జూలై 14(కలకత్తాలో)
తల్లిదండ్రులు: హేమలతాబాసు, డాక్టర్ నీలకంఠబాసు
ఉన్నతవిద్య: లండన్‌లో బార్ ఎట్ లా
కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం: లండన్‌లోనే 1939లో.
ప్రజా ప్రాతినిధ్యం: 1946 నుండి 2001 వరకు నిరవధికంగా అసెంబ్లీకి.
1950: అవిభక్త కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రకమిటీ సభ్యత్వం.
1952: అవిభక్త కమ్యూనిస్టు పార్టీ బెంగాల్ రాష్ట్రకమిటీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.
1964 నుండి: సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు. సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు.
1957-67: బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్షనేత.
1967-69: ఉప ముఖ్యమంత్రి.
1977-2000: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి బాధ్యతలు.
సంతానం: ఒక కుమారుడు

ఆ ఖ్యాతి పార్టీదే



☛ ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఐదు పర్యాయాలు ఎన్నిక కావడం అరుదైన రికార్డ్. ఎవరికీ అందుబాటులో లేనంతటి ఘనవిజయం వెనుకగల రహస్యం ఏమిటి?

● ఈ ఖ్యాతి అంతా మా పార్టీ అయిన సిపిఎంకు, ఇతర వామపక్ష పార్టీలకు దక్కుతుంది. అదేవిధంగా కార్మికులు, రైతులు, మధ్యతరగతి వర్గాలు, మహిళా, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజనులకు ప్రాతినిధ్యం వహిస్తున్న వివిధ ప్రజా సంఘాలకు ఆ గౌరవం దక్కుతుంది. దేశ విభజన సమయాన బాధితులైన లక్షలాది మంది శరణార్థులు, కాంగ్రెస్ పాలనలో ఎటువంటి హక్కులు లేకుండా ఇబ్బందులు పడిన ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఇందుకు తోడ్పడ్డారు. కాంగ్రెస్ పరిపాలించిన 27 సంవత్సరాల పాటూ ప్రతిపక్షం తీవ్ర నిర్బంధాలను ఎదుర్కొంది. ప్రత్యేకించి కమ్యూనిస్టు పార్టీ చీలిన తర్వాత ఏర్పడిన సిపిఎంపై దాడుల పరంపర కొనసాగింది. అయితే మేము ఏనాడూ వారికి లొంగలేదు, ప్రజలనే అంటిపెట్టుకుని ఉన్నాము. ఆ ప్రజావ్యతిరేక విధానాలపై మేము సైద్ధాంతిక, రాజకీయ పోరాటం నడిపాం. దీనివల్ల ప్రజలు పెద్దఎత్తున మాకు మద్దతిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి పరిమిత అధికారాలే ఉన్నప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న మెజారిటీ ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై, వివక్షపై పోరాడాం. వీటన్నింటిలో ప్రజల మద్దతు కూడగట్టడంలో విజయం సాధించాం. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఒక రాష్ట్రంలో వామపక్ష ప్రభుత్వాన్ని వరుసగా ఆరవసారి ఎన్నుకుని ప్రజలే చరిత్ర సృష్టించారు. కొద్ది నెలల క్రితం స్థానిక ఎన్నికల్లో కూడా వామపక్షసంఘటన ఆరవసారి విజయం సాధించింది.

☛ మౌలికంగా భూస్వామ్య, పెటీ బూర్జువా వర్గాల నుండి వచ్చిన ప్రభుత్వ ఉద్యోగులను, అధికారులను వామపక్ష ప్రభుత్వ విధానాలను అమలుజరిపే విధంగా ఎలా మలచగలిగారు?

● ప్రారంభంలో వారి పాత్రపై కొంత సందేహం కలిగింది. అయితే వారితో నిరంతర సంబంధాలు కొనసాగించడం వల్ల కొన్ని మినహాయింపులు ఉన్నప్పటికీ మా కార్యక్రమాలు అమలుజరపడంలో వారి సహాయం పొందగలిగాము. అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు తమ సంఘాలు స్థాపించుకునే ప్రజాస్వామ్య హక్కులకు హామీ ఇచ్చాము. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు సమ్మె చేసే హక్కుకూడా కల్పించాము. అదృష్టవశాత్తూ ఈ 27 సంవత్సరాల్లో ఏనాడూ వారికి ఆ హక్కు వినియోగించుకోవాల్సిన అవసరం కలగలేదు.



1977 [illegible] లో సి.ఎం.గా తొలిసారి ప్రమాణ స్వీకారం

☛ ముఖ్యమంత్రిగా మీకు కలిగిన ముఖ్యమైన అనుభవాలను మాతో పంచుకోగలరా?

● ఒక కమ్యూనిస్టు పార్టీ సైనికుడిగా నా బాధ్యతలు నేను నిర్వర్తించాను. కనుక అన్ని అనుభవాలు ప్రజా ఉద్యమాలకు, మొత్తంగా మా పార్టీకి చెందుతాయి.

☛ ముఖ్యమంత్రిగా పాలనా పరమైన బాధ్యతలతో తీరిక లేకుండా ఉంటారు, అదేసమయంలో పార్టీ సైద్ధాంతిక విషయాల్లోనూ, నిర్మాణపరమైన విషయాల్లోనూ పాలుపంచుకుంటుంటారు. గణశక్తి పత్రికకు కూడా క్రమం తప్పకుండా సహకరిస్తారని విన్నాము. ఒకే సమయంలో ఇన్ని పనులెలా చేయగలుగుతున్నారు?

● ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీలోనూ తర్వాత సిపిఎంలోనూ అఖిల భారత స్థాయిలో, పశ్చిమబెంగాల్‌లోనూ పార్టీ నిర్మాణానికి చెప్పుకోదగ్గ సమయాన్ని కేటాయించాను. నాశక్తి మేరకు పనిచేశాను. మాపార్టీ, ప్రజల మద్దతుతో ఇరవై మూడున్నర ఏళ్ళపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన నేను అనారోగ్యం కారణంగా ఆ బాధ్యతలనుండి తప్పుకున్నాను.

☛ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు ఎలా ఉంటాయను కుంటున్నారు? ఈ ఎన్నికల్లో వామపక్షాలు, కాంగ్రెస్, ఇతర బిజెపి వ్యతిరేకశక్తుల వ్యూహం ఎలా ఉండబోతోంది?

● ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర సెక్యులర్ పార్టీల సహాయంతో బిజెపి, తెలుగుదేశం కూటమిని ఓడించడమే లక్ష్యం. వామపక్షాలు పోటీచేసే స్థానాల్లో ఆ పార్టీల అభ్యర్థులకు, ఇతర స్థానాల్లో బిజెపి, తెలుగుదేశం పార్టీలపై పోరాడే కాంగ్రెస్, దాని మిత్రపక్షాలకు ఓటేయవలసిందిగా పిలుపునివ్వాలి. ఆర్థిక విధానాలకు సంబంధించి కాంగ్రెస్‌తో గల విభేదాల దృష్ట్యా కాంగ్రెస్‌తో పొత్తు గాని లేదా కార్యక్రమం గాని ఉండవు.

☛ నేటి ప్రపంచ పరిస్థితులపై మీ వ్యాఖ్య?

● ఈ ప్రశ్నకు సంబంధించి నాకు కొన్ని ఆలోచనలు వస్తున్నాయి. అవేమిటంటే..

జార్జిబుష్ నాయకత్వాన గల అమెరికా ప్రభుత్వం సామూహిక విధ్వంసక ఆయుధాలున్నాయంటూ అసత్యారోపణలు చేసి ఇరాక్‌పై దాడి చేయడం ద్వారా ఉగ్రవాద సంస్థగా తనకు తానే నిరూపించుకుంది. ఈ ఆటవిక చర్యలో టోనీబ్లెయిర్ నాయకత్వం లోని బ్రిటన్ ప్రభుత్వం జూనియర్ భాగస్వామిగా పాలుపంచుకుంది. దీనికి నిరసనగా భారత్ సహా ప్రపంచమంతా ప్రదర్శనలు జరిగాయి. అయితే బిజెపి నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం అమెరికాకు మళ్ళీ మళ్ళీ లొంగిపోతూనే ఉంది.

ప్రపంచంలోని అనేక దేశాల్లో ప్రపంచీకరణ, సరళీకరణ, మార్కెట్ ఎకానమి, డబ్ల్యుటివో విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలు మంచి పరిణామాలుగా భావిస్తున్నాను. మాజీకమ్యూనిస్టు దేశాల్లో ప్రజల జీవనపరిస్థితులు దిగజారిపోవడం విచారం కలిగిస్తోంది. ఆయాదేశాల్లో మాజీ కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చినా పరిస్థితి సానుకూలంగా కనిపించడంలేదు.

ఈ సందర్భంలో ఒక విషయం గుర్తు చేయదలచు కున్నాను. 2000 సంవత్సరపు ప్రపంచ మానవాభివృద్ధి నివేదికలో ప్రపంచీకరణ, సరళీకరణ, మార్కెట్ ఎకానమి వల్ల కొంతమంది శతకోటీశ్వరులుగా మారుతుండగా పేదరికం చాలా ఎక్కువగా పెరిగిపోతోంది, నిరుద్యోగం పెరుగుతోందని పేర్కొంది.

ప్రపంచ బ్యాంక్ ముఖ్య సలహాదారుగా పనిచేసి, ఆర్థికశాస్త్రంలో నోబుల్ బహుమతి కూడా పొందిన జోసెఫ్ స్టిగ్లిజ్ 2000లో రాసిన 'శృతితప్పిన ప్రపంచీకరణ' పుస్తకంలో ఈ విధంగా రాసాడు. "ఈ రోజున ప్రపంచీకరణ పనిచేయడంలేదు, ప్రపంచంలో మెజారిటీగా ఉన్న పేదల కోసం అది పనిచేయడంలేదు, పర్యావరణం కోసం అది పనిచేయడంలేదు. ప్రపంచ ఆర్థికవ్యవస్థ స్థిరంగా ఉండటానికి అది పనిచేయడంలేదు." ఆయనింకా ఇలా రాస్తాడు, మూడో ప్రపంచ దేశాలను దోపిడీ చేస్తున్న ధనిక దేశాలను సంస్కరించే ఎజెండాను చేర్చాలని కార్మికనాయకులు, పర్యావరణ వేత్తలు ప్రేగ్, సియాటిల్, వాషింగ్టన్, జినోవా నగరాల్లోని వీధుల్లో కదం తొక్కారు. ఈ పోరాటాలు, పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి.

☛ యువ కార్యకర్తలకు మీరిచ్చే సందేశం ఏమిటి?

● చదువుతో పాటు దేశంలోను, ప్రపంచంలోనూ జరుగుతున్న రాజకీయ పరిణామాల పట్ల అవగాహన కలిగియుండాలి. వారిని వారు అభ్యుదయవాదులుగా తీర్చిదిద్దుకోవడమే గాకుండా జీవితంలో ప్రజలకు సహాయపడే విధంగా, ప్రజానుకూలంగా వ్యవహరించే విధంగానూ మలుచు కోవాలి. దేశాన్ని అన్ని విధాలా నాశనం చేస్తున్న ఛాందస వాదులు, మతతత్వ వాదులతో సైద్ధాంతిక పోరాటానికి సిద్ధంగా ఉండేట్లుగా మలుచుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజాతంత్ర వాదుల వెంట వారుండాలి.

–శుద్ధసత్వగుప్తా
(ప్రజాశక్తి ప్రతినిధి, కొల్‌కతా)

సహకారాలతో వ్యవసాయక్షేత్రాలనుండి, కర్మాగారాలనుండి అమలుచేయాలి." అప్పటినుండి ఇప్పటి వరకు బెంగాల్ వామపక్ష సంఘటన ప్రభుత్వం ప్రజల్లో మమేకమై పనిచేస్తోంది.

బెంగాల్‌లో వామపక్షసంఘటన సాధించిన విజయాల కారణంగా జ్యోతిబాసుకు జాతీయస్థాయిలో విశేష ప్రాధాన్యత, విశిష్టస్థానం లభించాయి. భూసంస్కరణల అమలు, కౌలుదారులకు రక్షణ కల్పించడం, మతసామరస్యాన్ని కాపాడటం, స్థానిక సంస్థలకు జవజీవాలు కల్పించి దేశమంతటికీ ఆదర్శంగా నిలవడం వంటి అనేక కార్యక్రమాలను జ్యోతిబాసు నాయకత్వంలోని వామపక్ష సంఘటన సమర్థవంతంగా, విజయవంతంగా అమలు జరిపింది. భూసంస్కరణల చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత దేశం మొత్తం పంపకం జరిగిన భూముల్లో 20 శాతం ఒక్క బెంగాల్‌లోనే వామపక్ష ప్రభుత్వమే పంపిణీ చేసింది. 1977 వరకు కాంగ్రెస్ పార్టీ సాగించిన అరాచక పాలన స్థానంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటానికి వామపక్షసంఘటన అత్యధిక ప్రాధాన్యతనిచ్చింది. అధికారాలు పరిమితమైనా, కేంద్రంలో ఎక్కువకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఎన్‌డిఏ ప్రభుత్వాలు సహకరించకపోయినా పారిశ్రామికాభివృద్ధికి జ్యోతిబాసు ప్రభుత్వం చేసిన కృషి ఫలించింది. కమ్యూనిస్టు సిద్ధాంతానికి బద్ధ వ్యతిరేకులైన పెట్టుబడిదారులు కూడా జ్యోతిబాసు ప్రభుత్వ పనితీరును, ఆయన ఇచ్చే తోడ్పాటును ప్రశంసించేవారు. అనేక సందర్భాల్లో దేశవ్యాప్తంగా మతోన్మాదులు చిచ్చు రగిలించినా పశ్చిమబెంగాల్‌లో ఒక చిన్న సంఘటన కూడా జరగలేదు. జ్యోతిబాసు పాలనాదక్షతే దీనికి ఒక ముఖ్యకారణం. బెంగాల్‌లో వామపక్షసంఘటన ప్రభుత్వం సాధించిన ఘనవిజయాలను తన వ్యక్తిగత విజయాలుగా ఆయన ఎన్నడూ చెప్పుకోలేదు. ఎవరైనా అన్నా అంగీకరించరు. ఆ ఖ్యాతి అంతా సిపిఎంకి, ఇతర వామపక్షాలకే చెందుతుందని అంటారు. సంఘటన సమిష్టి పనివిధానమే బెంగాల్‌ను ఆదర్శరాష్ట్రంగా తీర్చిదిద్దిందని చెబుతారు. అందుకే ఆయన జాతీయ స్థాయి రాజకీయవేత్తల్లో అగ్రగణ్యులయ్యారు. పార్టీలతో నిమిత్తం లేకుండా అందరూ ఆయన్ను గౌరవిస్తారు. నేషనల్ ఫ్రంట్ హయాంలోనూ, యునైటెడ్ ఫ్రంట్ హయాంలోనూ జ్యోతిబాసు నిర్వహించిన పాత్ర కీలకమైంది. యునైటెడ్ ఫ్రంట్ హయాంలో అయితే జ్యోతిబాసును ప్రధానిని చేయాలన్న ప్రతిపాదన కొన్ని సెక్యులర్ పార్టీల నుండి వచ్చింది. ప్రభుత్వంలో ఆధిక్యత లేకుండా అటువంటి ఉన్నత పదవి తీసుకోవడం వల్ల ప్రజలకు ఎటువంటి మేలు చేకూరదని పార్టీ ఆ ప్రతిపాదనకు అంగీకరించలేదు. సంకీర్ణ ప్రభుత్వాలు నడపడంలో జ్యోతిబాసు అపారమైన అనుభవం పొందినందునే చారిత్రాత్మకమైన ఆ ప్రతిపాదన వచ్చింది. అయితే పార్టీ నిర్ణయంపై జ్యోతిబాసు భిన్నాభిప్రాయం ప్రకటించినా తమ పార్టీలో ఏవైనా సమిష్టి నిర్ణయం మేరకే జరుగుతాయి, వ్యక్తిపరంగా ఆలోచించరని కూడా స్పష్టంగా చెప్పారు. ఆ నిర్ణయాలకు త్రికరణశుద్ధిగా కట్టుబడ్డారు.

వ్యక్తిగత సంబంధాల్లో హుందాగా, మర్యాదగా వ్యవహరించే జ్యోతిబాసు రాజకీయ సమస్యలలో సూటిగా, నిక్కచ్చిగా మాట్లాడతారు. బిజెపి మతోన్మాద రాజకీయాలు ఆటవికమైనవని తాను చేసిన వ్యాఖ్యలపై ఖచ్చితంగా నిలబడ్డారు. రాష్ట్రాల అధికారాల కోసం పోరాడటంలోనూ, కాంగ్రెసేతర ముఖ్యమంత్రులను కూడగట్టడంలోనూ ఆయన కీలకపాత్ర పోషించారు. ఇరవై మూడున్నర ఏళ్ళపాటు ముఖ్యమంత్రిగా కొనసాగి చరిత్ర సృష్టించి పార్లమెంటరీ రంగంలో ఇంతగా రాణించిన జ్యోతిబాసు ప్రజాపోరాటాల్లో కూడా రాటు దేలిన నాయకుడు. 1948, 49, 55, 63, 1965 సంవత్సరాల్లో జైలుశిక్షను అనుభవించారు. ఆనందమార్గీయులు ఆయనపై రెండుసార్లు హత్యాయత్నం చేశారు. జ్యోతిబాసు భార్య శ్రీమతి కమలాబాసు కొంతకాలం క్రిందట కన్నుమూశారు. కుమారుడు చందన్‌బాసు వ్యాపారరంగంలో ఉన్నారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్నా ఆయన ఏనాడూ ఇతర బూర్జువాపార్టీల నాయకుల మాదిరిగా ఆశ్రితపక్షపాతానికి పాల్పడలేదు. అయినా కాంగ్రెస్ వాదులు, వారి అనుకూల పత్రికలు పనిగట్టుకుని ఆయనపై బురదజల్లడానికి విఫలయత్నం చేశాయి. జ్యోతిబాసు వ్యక్తిత్వం గురించి బెంగాల్ ప్రజలకు తెలుసు. అందుకే ఆయన ఎన్నడూ ఆ విమర్శలను పట్టించుకోలేదు. అందుకే ఆయన దేశమంతటా గౌరవం పొందిన నాయకుడయ్యారు. ✦

హుందాతనమే ఆయన గొప్పతనం

ఉద్రిక్త పరిస్థితుల్లోనూ, సంక్షోభ సమయాల్లోనూ జ్యోతిబాసు ఎంత హుందాగా, నిర్భయంగా వ్యవహరిస్తారో తెలియచెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. 1969లో బెంగాల్‌లో ఐక్యసంఘటన రెండవసారి ప్రభుత్వం ఏర్పర్చినపుడు జ్యోతిబాసు హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆ ప్రభుత్వాన్ని కూల్చడానికి కాంగ్రెస్‌పార్టీ శతవిధాలా ప్రయత్నిస్తోంది. కలకత్తా నగరంలో జరిగిన ఒక ఘర్షణలో పోలీస్ అధికారి మరణించారు. ఆ అధికారి మృతదేహాన్ని ఊరేగించే సందర్భంగా కొంతమంది పోలీసులు అసెంబ్లీ లాబీల్లోకి దూసుకువచ్చి అక్కడి నాయకుల శిలావిగ్రహాలను, పూలకుండీలను ధ్వంసం చేశారు. "జ్యోతిబాసు తల మాకు కావాలి. ఐక్యసంఘటన ప్రభుత్వం నశించాలి" అంటూ ఉద్రేకంగా నినాదాలు చేశారు. అక్కడే ఉన్న ఒక మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి జ్యోతిబాసు ఛాంబర్‌లోకి వెళ్ళవలసిందిగా వారిని రెచ్చగొట్టారు. వారిని ఆపడానికి జ్యోతిబాసు రక్షణసిబ్బంది ప్రయత్నించారు. వెంటనే బాసు జోక్యం చేసుకుని వారిని లోనికి రానివ్వాలసిందిగా కోరారు. లోపలికి వచ్చిన పోలీసులు అక్కడగల పూలకుండీని ఆయనపైకి విసిరేశారు. జ్యోతిబాసు మాత్రం కుర్చీలోనుండి కదలకుండా, ఏమాత్రం తొణక్కుండా కూర్చునే ఉన్నారు. ఆ గుండె నిబ్బరాన్ని చూసిన పోలీస్ అధికారులు ఆశ్చర్యపోయారు. ఈ గూండాయిజానికి అర్థం ఏమిటి? మీ రైఫిళ్ళను తీసుకుంటే మీరేమి చేయగలరని వారిని ప్రశ్నించారు. నా గది నుండి వెళ్ళిపోండని గద్దించారు. ఆ ఆగ్రహానికి వెరచిన పోలీసు అధికారులు వెంటనే బయటకు వెళ్ళిపోయి లాబీల్లో కూర్చున్నారు.

కమ్యూనిస్టుకి రిటైర్మెంట్ లేదు



మార్క్సిస్టు పార్టీలో కెల్లా కురువృద్ధుడాయన.. వయస్సు శరీరానికే గానీ ఆలోచనలకు కాదనేందుకు నిలువెత్తు నిదర్శనం. ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో భాగస్వామి కాలేకపోతున్నప్పటికీ తనను తాను ఎన్నటికీ ఖాళీగా ఉంచుకోలేదు. విరామమెరుగకుండా పని చేయడమే అతని లైఫ్‌స్టైల్.. ఉదయం ఏడుగంటలకు నిద్ర లేచింది తడవు రాత్రి పదిగంటల సమయంలో పడుకునే దాక ఆయన బిజీగా ఉంటారు. ఏడున్నరకల్లా ఫ్రెషప్ అయిపోయి ఎనిమిదిన్నర లోపు తన వద్దకు వచ్చే అన్ని పత్రికలను చదివేస్తారు. ఆ తరువాత తనను కలిసేందుకు వచ్చిన ప్రజలతో ముచ్చటిస్తారు. పది గంటల కల్లా పార్టీ ఆఫీసుకు వెళ్ళిపోయి అక్కడి కార్యకలాపాలను పరిశీలిస్తారు. పెద్దమనిషిగా కొన్ని సూచనలు చేస్తారు. రాష్ట్ర కమిటీలోనూ, సెక్రటేరియట్ సమావేశాల్లోనూ ఆయన చురుకుగా వ్యవహరించడంతో పాటు పార్టీ అభివృద్ధికి అవసరమైన చర్యల గురించి వివరిస్తుంటారు. మధ్యాహ్నం భోజనానంతరం నాలుగు గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. ఆ తరువాత రాత్రి తొమ్మిది గంటల వరకు సదస్సులు.. ర్యాలీలు.. ఎక్కువ మందికి పార్టీ వాయిస్ వినిపించే అనేక కార్యక్రమాల్లో పాల్గొంటారు. తీరికున్నప్పుడు బెంగాల్‌లోని వామపక్షోద్యమ నాయకులతో సంభాషించి ప్రస్తుత పరిస్థితులను అంచనావేసి తగు సూచనలు చేస్తారు. ప్రతిపక్ష నేతల పట్ల ఆయన ప్రదర్శించే గౌరవం అపారం. అంతే స్థాయిలో వారుకూడా ఆయన్ను గౌరవిస్తుంటారు. కార్యక్రమాలన్నింటి నుంచిరాత్రి తొమ్మిది గంటలకల్లా బయటపడుతారు. పది గంటలకు ఆయన నిద్రకుపక్రమిస్తారు. ఇంత వయసొచ్చినా ఆరోగ్యంగా ఉండడం ఆయనకే చెల్లింది. కడుపులో కొలెస్టరెస్టాల్ సమస్య మినహా ఆయనంతా ఆరోగ్యంగా ఉన్నారు. ఇప్పటికీ మూడు గంటల పాటు కారులోనూ, రైళ్లోనూ ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి ప్రయాణించే శక్తి ఆయనకుంది. ఇంత బిజీగా కార్యక్రమాల్లో పాల్గొంటూనే పుస్తక పఠనం కొనసాగిస్తున్నారు. దినపత్రికలే కాకుండా వివిధ డాక్యుమెంట్లు, సామాజిక, ఆర్థిక అంశాలను కూడా పఠిస్తూనే ఉంటారు.

జ్యోతిబసు క్రియాశీలక ముఖ్యమంత్రి బాధ్యతల నుండి తప్పుకున్నప్పటికీ ప్రస్తుత లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వానికి సదా మార్గదర్శకంగా నిలుస్తున్నారనడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే..

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం పన్నులను సమర్థవంతంగా వసూలు చేయాలనుకుంది. అయితే బుద్ధదేవ్ ప్రభుత్వం పన్నులు పెంచేస్తోందని కాంగ్రెస్ పార్టీ రచ్చ చేసింది. పన్నులు పెంచేస్తున్నారంటూ గొడవ చేసింది. జ్యోతిబసు ప్రభుత్వానికి ఒక సలహా అందించారు. దీని ప్రకారం రాష్ట్రంలోని 40వేల పంచాయతీలను సమావేశపర్చాలని లెఫ్ట్‌ఫ్రంట్ నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వాటికి తెలియచేసింది. పంచాయతీ సర్పంచ్‌లు, లెఫ్ట్‌ఫ్రంట్ మండల కార్యకర్తలు ప్రతి గ్రామంలోనూ ఇంటింటికీ తిరిగి వారి ఆర్థికాభివృద్ధిని అంచనావేశారు. వసూలు చేసిన పన్నులన్నీ మళ్లీ గ్రామాభివృద్ధికే ఖర్చవుతాయని వారికి నచ్చచెప్పారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఏకాకి అయిపోయింది. విశాల ప్రజామద్దతుతో ఏ పని చేసినా విజయవంత మవుతుందని, వారి సలహాను తీసుకోవాలని జ్యోతిబసు ఇచ్చిన సలహానే ఈ విజయానికి కారణమైంది.

– **జగదీష్** (ప్రజాశక్తి ప్రతినిధి, హైదరాబాద్)

సంపద సృష్టి ఫలం

మొకోరా

అన్నమ్మ వేకువ జామున నాలుగ్గంటలకి లేస్తుంది. ఇక అప్పట్నించీ రాత్రి పదిగంటల వరకూ పనితోనే సరిపోతుంది. నిత్యనిరంతర శ్రామికురాలు.

ఆమెకి నలుగురు కొడుకులూ, ముగ్గురు కూతుళ్ళూ.

అన్నమ్మవాళ్ళకి సెంటు భూమిలేదు. చిన్నపూరిగుడిసె వాళ్ల ఆవాసం. రెక్కలు తప్ప మరో ఆధారం, ఆదాయం లేదు. అన్నమ్మ ఒక్కతేకాదు, ఆమె కొడుకులూ, కూతుళ్లూ అందరూ కష్టజీవులే !

వాళ్ళు ఎప్పుడూ లచ్చుమయ్య కాపు పనికే పోతుంటారు.

మొదట్లో లచ్చుమయ్యకి 8 ఎకరాలు పొలం మాత్రమే వుంది.

అలాంటి లచ్చుమయ్య ఇవ్వాళ 20 ఎకరాల పొలం, ఆరుఎకరాల తోట సంపాదించాడు. కొబ్బరి, అరటి, బత్తాయి, మామిడిచెట్లు ఆ తోటలో ఉన్నాయి.

ఒకప్పుడు చిన్నకారు రైతు లచ్చుమయ్య ఇవ్వాళ భూకామందు అయ్యాడంటే ఎక్కణ్నించీ ఎలాంటి ఆస్తిపాస్తులూ వచ్చిపడలేదు. పొలం మీద వచ్చిన ఆదాయంతోనే ఏఏటికాయేడు ఒక్కో ఎకరం, రెండు ఎకరాలు ఇలా పొలం కొంటూ పెద్ద రైతు అయిపోయాడు.

అన్నమ్మ వాళ్ల కుటుంబం మొత్తం ఎప్పుడూ లచ్చుమయ్య పొలం పనిలోనే వుండేది. మొదట్లో లచ్చుమయ్య కూడా పంచె గోచీ బిగించి చాకిరీ చేసినా, ఎప్పుడైతే ఆస్తి పెరుగుతూ పోవడం మొదలెట్టిందో అప్పట్నించీ పని చెయ్యడం కూడా నెమ్మదిగా తగ్గించడం మొదలుపెట్టాడు. ఆస్తి పెరగడంతో వూళ్లో పెత్తందారు కూడా అయ్యాడు.

లచ్చుమయ్య కంటే వాళ్ల పొలంలో వందలరెట్లు ఎక్కువ శ్రమ అన్నమ్మ, ఆమె భర్త, పిల్లలే చేశారు.

ఒకవైపు లచ్చుమయ్య ఆస్తి పెరుగుతూ పోతుంటే ఇంకోవైపు అన్నమ్మ వాళ్లు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన అలాగే వున్నారు. వాళ్ల పూరిగుడిసె అలాగే వుంది. వాళ్ల పేదరికం అలాగే వుంది. వాళ్ల చింపిరి జుట్టూ, చిరిగిన బట్టలూ అలాగే ఉన్నాయి.

లచ్చుమయ్య వాళ్లు చక్కటి బిల్డింగ్ కూడా కట్టుకున్నారు.

అన్నమ్మ కుటుంబానికి రెక్కాడితేనే డొక్కాడుతుంది. పనికిపోతేనే కుండమాడుతుంది. లేకపోతే కడుపుమాడుతుంది. ఆమె పనిలో వంగితే ఇద్దరు మనుషులపెట్టు పని చేస్తుంది. పని చాలా ఒడుపుగా, చురుకుగా చేస్తుంది. చిన్నప్పట్నించీ అంతే. పనిలో నలిగిపోయింది.

అలాంటి అన్నమ్మ ఈ మధ్య అనారోగ్యం పాలైంది.

ఊళ్లోసూదులు పొడిచే పంతులుకి చూపెడితే పదిరోజులు ఏవో మాత్రలు, ఇంజెక్షన్లూ ఇచ్చి రెండు వందల రూపాయలు డబ్బు తీసుకున్నాడు కానీ ఫలితం కనపడలేదు.

"టౌనుకిపోయి పెద్ద డాక్టరుకి చూపెట్టుకోవాల్సిందే అన్నమ్మా ! నీకు ఏదో పెద్దజబ్బు వుందని నాకనుమానం వస్తోంది.

ఒకసారి చెకప్ చేయించుకుంటే బాగుంటుంది" అన్నాడు పంతులు.

"సరే" అని అన్నమ్మని పెద్దకొడుకు టౌనుకి తీసుకుపోయాడు. అక్కడ పెద్ద డాక్టరు దగ్గరకిపోయారు. చీటి వంద రూపాయలు కట్టి డాక్టర్ దగ్గరకి వెళ్లారు. ఒక రెండు నిమిషాలు చూసి ఏవో పరీక్షలు రాశాడు. "ఏంవైజ్యుడో, ఏం పాడో ! రోజంతా చాకిరీ చేస్తే ఆసాములు ఇచ్చేది 20 రూపాయల కూలి. మంచినీళ్లు తాగినంతసేపు చూసినందుకే డాక్టరుకి వందరూపాయలు, పరీక్షలకి నాలుగొందలు కర్చుయిపోయాయే ! అని బాధపడింది అన్నమ్మ.

అన్నమ్మని బయటికి పంపించి ఆమెకొడుకుతో మాట్లాడాడు డాక్టర్.

"మీ అమ్మకి కడుపులో పేగుపూతపూసింది. అది ముదిరితే ప్రమాదం. క్యాన్సర్‌కి దారితీసే అవకాశం వుంది. ఆపరేషన్ చేస్తే సులభంగా తగ్గిపోతోంది. రోజులు జరిగితే చాలా ఇబ్బందిపడతారు.

"ఖర్చు ఎంత అవుతుందండీ ?"

"పదివేలు అవుతుంది. కాంట్రాక్ట్‌గా పదివేలు ఇవ్వండి. మందులు కూడా మేమే వాడతాం !" చెప్పాడు డాక్టర్. "ఇంటికి వెళ్ళి డబ్బు చూసుకుని వస్తామండీ !" అని తల్లిని తీసుకుని ఇంటికి వచ్చాడు

(మిగతా 15వ పేజీలో)

ఎలుక పెన్సిల్

కొమ్మాలపాటి సాహిల్



అనగనగా ఒక అల్లరి ఎలుక. దాని పేరు బొండాం. ఇది బన్నీ వాళ్ల ఇంట్లో వుంటుంది. పేరుకు తగ్గట్టే ఎలుక బొండాంలాగా వుంటుంది. దానికి బోలెడన్ని బంతులు వున్న ఎర్ర చొక్కా వేసుకోవడమంటే ఇష్టం. ఎప్పుడూ ఎదో ఒకటి కొరుకుతుండడమంటే దానికి సరదా. అందుకని తన కలుగులోకి ఏదో ఒక వస్తువును లాక్కొచ్చి నవులుతుంటుంది. ఓసారి తినడానికి ఏమైనా దొరుకుతుందేమోనని అది వెతుకుతోంది. ఎంత చూసినా దానికి ఏమీ కనపడలేదు. దాంతో కళ్లు ఇంతింతవి చేసుకొని చూస్తోంది. సరిగ్గా అప్పుడే దానికి రంగు రంగుల పూల పెన్సిల్ కనిపించింది.

ఆ రోజు సాయంత్రం బన్నీ ఆ పూల పెన్సిల్‌తో హోంవర్క్ చేసుకున్నాడు. కాకపోతే దాన్ని తిరిగి జామెంట్రీ బాక్సులో పెట్టుకోవడం మర్చిపోయాడు.'బన్నీ ఎప్పుడు నిద్ర లేస్తాడా? తనను జామెంట్రీ బాక్సులో ఎప్పుడు పెడతాడా?' అని నిద్రపోకుండా ఎదురు చూస్తోంది. ఆ సమయంలో అది ఎలుక కళ్లల్లో పడింది.

ఎలుక వెంటనే చకచకా నడుచుకుంటూ వెళ్లి... దాన్ని నోట కరుచుకుని తన కలుగులోకి పరిగెట్టబోయింది. పాపం పెన్సిల్ ఎలుక బారినుంచి తప్పించుకోవడానికి గిజగిజలాడింది. గింజుకుంది. ఏం లాభం లేకపోయింది. ఇక ప్రయోజనం లేదనుకుని ధైర్యంచేసి నోరు తెరచి 'ఏవండీ ఎలుకగారూ! నన్ను వదిలిపెట్టరూ. అయినా నేను కేవలం చెక్కముక్కని. తినడానికి పనికిరాను. రుచిగా వుండను. దయచేసి నన్ను వెళ్లనివ్వరూ!!' అని బతిమాలింది దీనంగా.

అయినా ఎలుక దయతలచలేదు. పైగా 'నేను నిన్ను నమిలి తినాలనుకుంటున్నాను. ఎప్పుడూ ఏదో ఒకటి కొరుకుతుంటేనే నా దంతాలు పదునుగా వుంటాయి. ఇంక నువ్వేం చెప్పినా వినను. నా కలుగులోకి వెళుతున్నాను' అంది. అనడంతోటే ఆగకుండా పెన్సిల్‌ను కొరికింది గట్టిగా. పాపం పెన్సిల్‌కు చాలా బాధేసింది.

'అబ్బా! నాకు చాలా నొప్పిగా వుంది. మీరు ఏమీ అనుకోకపోతే చివరిసారిగా ఒకే ఒక బొమ్మ వేస్తాను. అనుమతిస్తారా?' అంది దీనంగా. ఆ మాటలకు ఎలుక మెత్తబడింది. 'ఆ... ఇంకాసేపట్లో దాని పనైపోతుంది. ఆఖరిసారిగా అంటోందికదా' అనుకుని సరేనంది. 'సర్లేరే... అదేదో త్వరగా కానీయ్. బొమ్మ వెయ్యడం అయిపోగానే నిన్ను ముక్కలుగా కొరికేస్తాను' అంది ఎలుక.

పెన్సిల్ 'హమ్మయ్య' అనుకుంది. గబగబా తెల్లగా వున్న గోడ దగ్గరకు వెళ్లి ఒక పెద్ద సున్నా గీసింది. 'ఏంటి అది జున్ను ముక్కా?' అనడిగింది ఎలుక. అవునవునంటూ ఆ సున్నాలో మరి రెండు బుజ్జి సున్నాలు గీసింది పెన్సిల్. తర్వాత ఆ పెద్ద సున్నా కింద మరో పెద్ద జీరో గీసింది. 'ఆ... ఇప్పుడు యాపిల్ పండు గీశావు' అంది ఎలుక చప్పట్లు కొడుతూ.

ఆ తర్వాత విచిత్రమైన ఆకారాలు కొన్ని గీసింది పెన్సిల్. వాటిని చూడగానే నోరూరింది ఎలుకకు. పెదాలు తడుపుకుంటూ 'హేయ్! అవి దోసకాయలుకదూ. నాకైతే వెంటనే తినాలనిపిస్తోంది' అంది. పెన్సిల్ ఇవేమీ వినిపించుకోకుండా గబగబా చిన్న సున్నామీద రెండు త్రికోణాలు గీసింది. వాటిని చూడగానే ఎలుక కంగారుగా 'ఏయ్ పెన్సిల్! నువ్వు పిల్లి బొమ్మ వేస్తున్నట్టున్నావే. ఇక అక్కడితో ఆగు' అని కేకలేసింది.

కాని పెన్సిల్ ఆగలేదు. మరింత వేగంగా దానికి గుండ్రటి మూతి, పొడవాటి మీసాలు గీసింది. అంతే... వెంటనే ఎలుక భయంతో వణికిపోతూ 'ఏయ్! ఇది నిజంగా పిల్లే. ఇంక నేను ఇక్కడే వుంటే నన్ను తినేస్తుంది. ఎవరైనా వుంటే రక్షించండి... రక్షించండి...' అని అరుచుకుంటూ పారిపోయింది.

బన్నీ అప్పుడే నిద్ర లేచాడు. స్కూలుకెళ్లడానికి అన్నీ సిద్ధంగా వున్నాయో లేదో చూసుకున్నాడు. జామెంట్రీలో పెన్సిల్ కనిపించలేదు. ఆ పూల పెన్సిల్ అంటే బన్నీకి చాలా ఇష్టం. కంగారుగా గదంతా వెతికాడు. గోడ దగ్గర కనిపించింది. 'అమ్మదొంగా! ఇక్కడున్నావా? అంటూ దాన్ని ప్రేమగా ముద్దు పెట్టుకుని జామెంట్రీలో పెట్టేశాడు.

(మీరు కూడా పిల్లి బొమ్మ వేస్తే నిజమైన పిల్లికిలాగా వుండాలి. దాన్ని చూసి ఎలుకలు భయపడి పారిపోవాలి. తెలిసిందా!)



ఇదేమి 'చిత్రం'!

నేస్తాలూ... కింద ఓ బొమ్మ వుంది చూశారుగా. ఏమనిపిస్తోంది? తొందరేం లేదు. బాగా పరిశీలనగా చూడండి. 'ఆ...ఈ బొమ్మలో ఒక తల్లి, బిడ్డ కనిపిస్తున్నారు. ఎంచక్కా సముద్రపు ఒడ్డున కూర్చుని ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు' అంటున్నారు కొందరు చిన్నారులు. కానీ నాకేంటి ముగ్గురు కనిపిస్తున్నారు. మీక్కూడా కనిపించాలంటే... ఓ మంత్రం చెప్తాను అనండి.

మేజిక్! మేజిక్!!

'అబ్రకదబ్ర... అబ్రకదబ్ర... మూడో అమ్మాయి కనిపించాలి దబ్ర'. ఈ మంత్రాన్ని జాగ్రత్తగా చదవండి. చదివారా? ఆ... ఇప్పుడు చూడండి. 'ఆ...అవును. వేంం మొదట చెప్పిన తల్లి వీపు మీద మూడో అమ్మాయి పెదాలు కనిపిస్తున్నాయి. దూరంగా వున్న భవనాల్లో రెండు కళ్లు వున్నట్టు అనిపిస్తోంది. ఆర్టిస్టు ఎవరోకాని భలేగా గీశాడీ బొమ్మను' అంటున్నారు చాలా మంది నేస్తాలు. అవును ఈ బొమ్మ వేసిన స్పానిష్ చిత్రకారుని అభినందించాల్సిందే.

చిన్నారి చిత్రకారులు



కె.సాయి ప్రసన్న, 8వ తరగతి,
ప్రగతి బాల విద్యాలయం,
సుందరయ్యనగర్.



పి.సాగర్‌బాబు, 4వ తరగతి,
మం.ప.ప్రా.పాఠశాల,
బుక్కానగర్, ప్రకాశం.

జి.అంజలి, పి.నాగవేణి,
8వ తరగతి,
ఎస్.కె.పి.కాంప్.



క్విజ్-94

1. జీరో డిగ్రీ రేఖాంశమును ఏమంటారు?
   ఎ. గ్రీనిచ్ రేఖాంశము బి. తూర్పు రేఖాంశము
2. రెండవ చంద్రగుప్తుని ఆస్థానంలో వున్నవారు?
   ఎ. నవరత్నాలు బి. త్రిరత్నాలు
3. పుల్లటి పండ్లలో ఏ విటమిన్ వుంటుంది?
   ఎ.'ఎ' విటమిన్ బి. 'సి' విటమిన్
4. చేపల్లో ఎన్ని గదుల గుండె వుంటుంది?
   ఎ. 2 బి. 3
5. గంగాయమునల సంగమం ఎక్కడ జరుగుతుంది?
   ఎ. అలహాబాద్ బి. హైదరాబాద్
6. నెమలి సింహాసనం ఏ మొగలు చక్రవర్తి కాలంలో తయారుచేయబడింది?
   ఎ. షాజహాన్ బి. అక్బర్
7. 'డేవిడ్ కాపర్ ఫీల్డ్' రచించినదెవరు?
   ఎ.చార్లెస్ డికెన్స్ బి. డాంటే
8. నోటిలో ఊరే జీర్ణ రసం?
   ఎ. పైత్యరసం బి. లాలాజలం
9. 'ఓడరేవు' అని దేనిని అంటారు?
   ఎ.ఓడలు ఆగే స్థలం
   బి. విమానాలు ఆగే స్థలం
10. ఈ చిత్రపటంలోని వ్యక్తి పేరేమిటి?
   ఎ.బుద్ధదేవ్ భట్టాచార్య
   బి.జ్యోతిబసు

చుక్కలు కలపండి!

క్యారెట్ తినబోతోందెవరో తెలుసుకోండి!!

క్విజ్ 93కు జవాబులు

1.గతిశక్తి 2. గణతంత్రదినం 3. చిలుక 4. గోదావరి 5. సూర్యుడు 6. క్వార్ట్జ్ 7. ఢిల్లీ 8. నలుపు 9. సరోజినీ నాయుడు 10. మొనాలిసా - లియొనార్డో డావెన్సీ

క్విజ్ 92కు సరైన సమాధానాలు రాసిన వారు :

ఎం.స్నేహ, పి.కుసుమ, 9వ తరగతి, పీపుల్స్ హైస్కూల్, విద్యానగర్. **ఎస్.విష్ణువర్ధన్, ఎమ్.కృష్ణభార్గవ్,** 8వ తరగతి, లక్ష్మీనగర్, మెదక్. **ఐ.ఇంద్రాణి, ఐ.కాత్యాయిని,** అప్పికట్ల. **జి.వాసంతి,** 8వ తరగతి, జడ్‌పిహెచ్‌స్కూల్, గుంటూరు. **బి.వినాయక్,** 5వ తరగతి, లక్ష్మీపేట, ఎమ్మిగనూరు.

కలం స్నేహం

పేరు: కొత్తపల్లి హేమంత్,
వయసు : 7 సం॥
చదువు : 2వ తరగతి
హాబీలు : క్రికెట్ ఆడడం, డ్యాన్స్ చేయడం, టీవీ చూడడం, చదవడం.
పూర్తి చిరునామా:కొత్తపల్లి హేమంత్, ఇం.నెం: 16/56-2 బి, కటిక వీధి, పాతపేట, పత్తికొండ, కర్నూలు.

పేరు: వి.ఎన్.సంతోష్ (ఆదిత్య),
వయసు : 15 సం॥
చదువు : 10 వ తరగతి
హాబీలు : క్రికెట్ ఆడడం, ప్రజాశక్తి చదవడం.
పూర్తి చిరునామా : వి.ఎన్.సంతోష్, సన్నాఫ్ భాస్కర్, గాంధీ నగర్, ఇం.నెం: **8-64,** కల్వకుర్తి.

మీకూ 'కలం స్నేహం' చేయాలని వుందా...!

అయితే వెంటనే ఓ కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, హాబీలు, అడ్రస్ రాసి మాకు పోస్టు చేయండి. అన్నట్టు మీ ఫొటో కూడా అతికించండి. మా చిరునామా: కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, ప్లేట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

బ్రాహ్మణి-నువ్వులు

చంపకవతి అనే పట్టణంలో సన్యాసులు కొందరు నివసిస్తుంటారు. అందులో చూడాకర్ణుడనే సన్యాసి కూడా వుండేవాడు. ఆయన తను తినగా మిగిలిన అన్నాన్ని చిలుకకొయ్యకు తగిలించి నిద్రపోయేవాడు. అప్పుడు నేను చిలుకకొయ్యమీదకు ఎగిరి ఆ పదార్థాలను తినేదాన్ని. ఓరోజు చూడాకర్ణుడు, వీణాకర్ణుడనే సన్యాసితో మాట్లాడుతూ నేలమీద కర్రతో కొడుతూ నన్ను భయపెట్టసాగాడు. 'పైకి చూస్తూ నేలమీద కొడుతున్నావేంటి?' అనడిగాడు వీణాకర్ణుడు. దాంతో తన సమస్య చెప్పాడు చూడాకర్ణుడు. అప్పుడు ఆయన 'అల్ప జంతువైన ఎలుకకు అంత ఎత్తున వున్న చిలుక కొయ్య మీదకు ఎగిరే శక్తి ఎలా వచ్చింది? దీనికి ఏదో కారణం వుండే వుంటుంది. దీనికి నేను ఓ కథ చెప్తాను విను' అంటూ వీణాకర్ణుడు చెప్పసాగాడు.

ఓసారి నేను ఓ బ్రాహ్మణుని ఇంటికి భిక్షకు వెళ్లాను. అప్పుడు అతను భార్యను చూసి 'రేపు అమావాస్య. బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి' అన్నాడు. దాంతో ఆమె 'ఇంట్లో బియ్యం మినహా మరేం లేవు. ఏం లేకుండా వంట ఎలా చేసేది!' అంది. ఆ మాటతో బ్రాహ్మణునికి కోపం వచ్చింది. 'మనం పేదవాళ్లం. వున్నంతలో జీవించాలికాని లేనివాటి కోసం ఆశపడకూడదు. బియ్యం



వున్నాయంటున్నావుకదా. ఇక నువ్వులు బాగుచేసి ఏదైనా చెయ్యి' అన్నాడు. అలాగేనంటూ బ్రాహ్మణి నువ్వులను దంచి పప్పచేసి వాకిట్లో ఆరబెట్టింది. అప్పుడు ఒక కోడి వచ్చి కాళ్లతో నువ్వుల్ని చిమ్మి తినసాగింది. ఆ విషయం భర్తకు చెప్పగా అతను 'అయ్యో! అవి బ్రాహ్మణ భోజనానికి పనికిరావు. వీటిని తీసుకుపోయి మంచి మాటలతో ఎవరికైనా ఇచ్చి కొత్త నువ్వులు తీసుకురా' అన్నాడు. అప్పుడు బ్రాహ్మణి పక్క ఇంట్లో వున్న అమాయకురాలి దగ్గరకు వెళ్లి 'అక్కా! ఈ పప్పలు తీసుకుని కొత్త నువ్వులు ఇస్తావా?' అనడిగింది. ఆవిడ 'నువ్వు కష్టపడి దంచి బాగుచేసిన పప్ప తీసుకుని కొత్త నువ్వులు ఇవ్వడానికేం' అంటూ కొత్త నువ్వులు ఇచ్చింది. అప్పడామె భర్త వచ్చి విషయం తెలిసి చివాట్లు పెడుతూ 'పిచ్చిదానా! ఎవరైనా కష్టపడి దంచిన పప్ప ఇచ్చి, కొత్త నువ్వులు తీసుకువెళతారా! ఇందుకు ఏదో కారణం వుండి వుంటుంది. అందువల్ల వారి పప్పను వారికి ఇచ్చి మన నువ్వులు పట్టుకురా' అన్నాడు. ఆమె ఆవిధంగానే చేసింది.

వీణాకర్ణుడు ఈ కథ చెప్పి 'పప్ప ఇచ్చి కొత్త నువ్వులు తెచ్చుకోవడానికి కారణం వున్నట్టే ఒక ఎలుక ఇంత ధైర్యంగా వుండడానికి కారణం వుండే వుంటుంది' అన్నాడు. తర్వాత ఏమైంది? వీణాకర్ణుడు ఎలుక బెడదను ఎలా వదిలించుకున్నాడు? అన్న విషయాలు తెలియాలంటే వచ్చే వారం వరకు ఆగాల్సిందే.

పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మ



వినిపించని విజేత

దీపావళి బాణాసంచా కాల్పులతో ఊరంతా దద్దరిల్లిపోతోంది. గ్రామస్తులంతా ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకుంటూ ఉత్సాహంతో ఉరకలు వేస్తున్నారు. ఇంటి అరుగులపైన వరుసగా పేర్చిన ప్రమిదలు... గాలికి కదులుతూ వెలుగులు విరజిమ్మే దీపశిఖలు..

రామానుజం కుటుంబీకులు కూడా దీపావళి సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఆ ఏడాది ఆయన రకరకాల బాంబులు... మతాబులు తీసుకువచ్చారు. ముద్దులకుమార్తె రంజని పుట్టి ఏడాది అయిన తర్వాత వచ్చిన మొదటి పండుగ దీపావళి.

తల్లిచంకలో కూర్చున్న రంజని దీపాల వైపు, వెలుగులు విరజిమ్మే రంగురంగుల మతాబుల వైపు విస్మయంగా చూస్తోంది.

రామానుజం రకరకాల బాంబులను తీసుకువచ్చి రోడ్డుపై వెలిగిస్తున్నాడు. అవి చేసే శబ్దాలకు ఇంటిల్లిపాదీ చెవులు మూసుకుంటున్నారు. "ఏమండీ ! బాంబులు వద్దండీ ! పాప భయపడుతుంది !"

గాయత్రి భర్తను అభ్యర్థించింది.

అప్పుడు రామానుజం కూతురు వైపు చూశాడు. రంజని ముఖంలో ఏ భావం కనిపించలేదు. పాప చూస్తుండగానే టపాసులు కాల్చాడు. గాయత్రి ఆ శబ్దానికి గట్టిగా చెవులు మూసుకుంది. రంజని మాత్రం టపాసులు పేలి వెలువడే వెలుగుల వైపు ఆశ్చర్యంతో చూస్తోంది.

రామానుజానికి మొదటి సారి అనుమానం వచ్చింది. ఇంట్లోవారు, వీధిలోవాళ్లు శబ్దాలకు భయపడి చెవులు, కళ్లు మూసుకుంటుంటే ఏడాది పాప రంజనిలో స్పందన లేదేమి" అనుకున్నాడు.

దీపావళి మర్నాడు డాక్టర్ వద్దకు వెళ్లాడు. డాక్టర్ రంజనిని పరీక్షించి ఆమెకు బ్రహ్మచెవుడుగా నిర్ధారించారు. మాటలు కూడా రావని తేల్చి చెప్పాడు. పుట్టుకతో అరుదుగా వచ్చే జబ్బు ఆమెకు సోకిందని వివరించాడు.

విషయం విని రామానుజం కుప్పకూలిపోయాడు.

తన ఆశాదీపం... ముద్దుల మురిపెం బధిరురాలు అనే విషయాన్ని అతని మనసు జీర్ణించుకోలేకపోతోంది.

చెముడు, మూగ రెండూ ఉన్న కుమార్తె రంజని చూసే జాలిచూపులు రామానుజం హృదయాన్ని కదలించాయి. ఆమె జీవితం నరకప్రాయం కాకుండా ఉండాలని, దానికి ఏదైనా మార్గం చూడాలని ఆలోచించాడు.

మూడవ ఏట అడుగుపెట్టగానే బెంగుళూరులో ఉన్న స్పీచ్ అండ్ హియరింగ్ ఇనిస్టిట్యూట్‌లో చేర్పించారు. అంత చిన్న వయసు నుంచి కూతురిని వదిలిపెట్టి ఉండటానికి గాయత్రి మొదట అంగీకరించలేదు.

“మన పాప మీద ఎవరూ జాలి చూపించకూడదు. అందరు పిల్లల మాదిరిగా రంజని కూడా ఆడుతూ పాడుతూ బాల్యాన్ని అనుభవించాలి. ఆమె ఇంటిలోనే నీ వద్దే ఉంటే మాటలు రాని మూగదానిలా ఏమీ వినిపించని చెవిటితనంతో రోజూ మనకు దు:ఖాన్నే కలిగిస్తుంది. ఆమెకు కొత్త జీవితాన్ని ఏర్పాటు చేయాలి. “గాయత్రికి రామానుజం సర్ది చెప్పాడు. వెక్కివెక్కి ఏడుస్తూ వెళ్లి రంజనిని ఆ సంస్థలో అప్పగించింది.

మూడవ సంవత్సరం నుంచి పదిహేడో సంవత్సరం వరకూ పధ్నాలుగు సంవత్సరాలు రంజని కష్టపడింది. కేవలం ఇటువంటి పిల్లల కోసమే వెలసిన ఆ సంస్థ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించారు.

ఎట్టకేలకు రంజని చిన్నచిన్న మాటలు పలకడం నేర్చుకుంది. యుక్త వయస్సులో అడుగుపెట్టిన ఆమె కూడబలుక్కుని చిన్నచిన్న పదాలు ముద్దుగా పలకడం తల్లిదండ్రులకు ఎంతో ఆనందపరవశం కలిగించేది.

ఆ సంస్థలో కొంత మేర చదువు పూర్తయిన తర్వాత రామానుజం కూతురుకు దగ్గరుండి అనేక విషయాలు చదివించి అవగాహన కలిగించేవాడు.

అందరి ఆడపిల్లలకన్నా రంజని భిన్నంగా ఉంది. చూసిన వారు, తెలిసిన వారు ‘అయ్యో పాపం ! వినపడదా’ అని సానుభూతి పలుకులు పలకడం వింటుంటే పితృహృదయం ఎక్కడో కలుక్కుమనేది.

రంజనికి ప్రత్యేకత కల్పించాలి. ఆమెను విభిన్నంగా తీర్చిదిద్దాలి. అందరూ ఔరా అనే విధంగా ఆమె వ్యక్తిత్వాన్ని తయారు చేయాలి’ అనుకున్నాడు. క్రీడాకారిణిగా ఆమెను రూపొందించినట్లయితే తనలో తను కుమిలిపోయే ఆత్మన్యూనత నుంచి బైటపడుతుందని భావించాడు.

రామానుజం అందుకు తగిన కృషి ప్రారంభించాడు.

రామానుజం కర్నాటక రాష్ట్రంలో ఒకప్పుడు పేరుపొందిన బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు. తనకు తెలిసిన క్రీడనే రంజనికి నేర్పించాలని అనుకున్నాడు. తనే ముందుండి అవసరమైన కోచింగ్ ఇవ్వాలని అనుకున్నాడు.

అయితే వినిపించని రుగ్మత ఆ పని చేయడానికి అవకాశం లేదని చెప్పింది. చెముడు కలిగిన వ్యక్తి ఆ క్రీడలో ప్రావీణ్యం సంపాదించడం కష్టమని తెలియడంతో విరమించుకున్నాడు.

అప్పుడు ఆమె దృష్టి బ్యాడ్మింటన్ వైపు మళ్లింది – “ నాన్నా ! బాడ్మింటన్‌లో కూడా మంచి అవకాశాలున్నాయి...'' మెల్లగా కూడబలుక్కుని రంజని చెప్పింది.

రామానుజం స్నేహితుడు ప్రకాశ్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించాడు. బధిరుల కోసం ప్రత్యేకంగా బాడ్మింటన్ పోటీలు జరుగుతుంటాయని కూడా చెప్పాడు. ప్రకాశ్ తండ్రి ‘రమేష్ పడుకొనే’ బాడ్మింటన్‌లో ఛాంపియన్‌గా ఉన్న విషయాన్ని చెప్పాడు.

రామానుజం తన కుమార్తెను రమేష్

వద్దకు తీసుకువెళ్లాడు.. ఒంటరిగా కుర్చీలో కూర్చున్న రమేష్ పడుకోనేకు ఒక ఉత్తరం అందించాడు. "మా అమ్మాయి నా ప్రాణం... ఆమె జీవితం... తను ఏమీ వినలేని బధిరురాలు కావచ్చు. కాని నా హృదయాంతరాళలో సుళ్లు తిరుగుతున్న కోరిక తెలుసుకోగలదు. ఆమెను ఒక క్రీడాకారిణిగా చూడాలని అనుకుంటున్నాను. ప్రపంచమంతా జేజేలు పలుకుతూ చేసే కరతాళ ధ్వనులు ఆమె చెవుల్లో ప్రతి ధ్వనించాలని కోరుకుంటున్నాను. అందుకే మీ వద్దకు తీసుకువచ్చాను. బధిరుల బాడ్మింటన్‌లో మీరు నేషనల్ ఛాంపియన్ అన్న విషయం మీ అబ్బాయి ప్రకాశ్ ద్వారా తెలుసుకున్నాను... మా రంజనిని మీ శిష్యురాలిగా స్వీకరించండి !" అని అందులో ఉంది. రమేష్ ఆ ఉత్తరాన్ని చదివి రామానుజం వైపు, రంజని వైపు మార్చిమార్చి చూశాడు.

పక్కనున్న తెల్లకాగితాల పుస్తకం తీసుకుని 'తప్పకుండా' అని జవాబు రాశాడు. అప్పటి నుంచి రంజనికి కోచింగ్ ప్రారంభమైంది.

ప్రతిరోజూ ఉదయం గంటా రెండు గంటలతో ప్రారంభమైన శిక్షణ రోజుకు ఎనిమిది గంటలపాటు కొనసాగింది. నిదానంగా మాట్లాడుతూ పెదవుల కదలిక ద్వారా అర్థం చేసుకునే రీతిలో చెప్పేవాడు. అవసరమైన ముఖ్యాంశాలను పుస్తకంలో రాసి చూపించేవాడు.

రంజని ప్రతి విషయం జాగ్రత్తగా గమనించేది. తన కోసం తండ్రి పడుతున్న తపన ప్రతిక్షణం కళ్లముందు మెదిలేది... 'ఎలాగైనా సాధించాలి' బాడ్మింటన్‌లో జాతీయ, అంతర్జాతీయ శిఖరాలను అధిరోహించాలి' అనుకొనేది. తండ్రి కళ్లల్లో మెరుపులు చూడాలి. ఆయన తన వైకల్యాన్ని తలచుకొని బాధపడకుండా తన విజయానికి ఆనందంతో కార్చే సంతోషభాష్పాలను చూడాలి... ప్రతి ఒక్కరూ మీ అమ్మాయి చాలా గొప్పది రామానుజం గారూ ! అని పొగుడుతుంటే ఆయన పొందే సంతోషాన్ని తను చూడాలి అనుకొనేది రంజని. అందుకోసం నిరంతరాయంగా కృషి ప్రారంభించింది.

ఆమె కృషి 1997లో ఫలించింది.

బధిరుల కోసం జాతీయస్థాయిలో జరిగిన నేషనల్ సింగిల్స్ టైటిల్‌ను కైవశం చేసుకుంది. ఆమె సాధించిన విజయానికి అందరూ ఆశ్చర్యపోయారు. అదే సంవత్సరం డెన్మార్క్‌లో 'సైలెంట్ ఒలంపిక్స్' పేరుతో జరిగిన క్రీడల్లో పాల్గొనడానికి ఆమెకు ప్రత్యేకంగా ఆహ్వానం లభించింది. విదేశంలో కాలుపెట్టి విజృంభించి ఆడింది. తన శక్తి యుక్తుల్ని క్రోడీకరించి వచ్చే బంతుల్ని ఎదుర్కొంది. వరల్డ్ నెంబర్ టూగా గుర్తింపు పొందింది. ప్రత్యేక పురస్కారాన్ని పొందింది.

1999 సంవత్సరం

భారత ప్రభుత్వం రంజనికి అర్జున్ అవార్డ్ ప్రకటించింది. ఆత్మవిశ్వాసంతో అవిటితనాన్ని అధిగమించిన ఆమె కృషికి మెచ్చుకుని రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ ఈ అవార్డు బహూకరించారు. ఆయన షేక్‌హాండ్ ఇచ్చి అభినందించారు.

వేదిక కింద రామానుజం గాయత్రి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. తమ కుమార్తెకు లభించిన అత్యున్నత పురస్కారం వారి హృదయాలను కదిలించాయి. అవార్డుతో కిందకు వచ్చిన రంజనిని ముద్దులతో ముంచెత్తారు. వారికి మాటలు రావడం లేదు. ఆ సంతోషాన్ని పట్టలేక కళ్లవెంబడి కన్నీళ్లు జలపాతంలా ఉబుకుతున్నాయి.

"అమ్మా ! ఈ అవార్డు నాది కాదు... నాన్నదమ్మా... కనిపెంచిన మీ ఇద్దరికీ చెందుతుంది.." రంజని కూడబలుక్కుని ఒక్కోమాటా చెప్పింది.

రామానుజం కూతురుకు సమాధానం చెప్పాలనుకున్నాడు. ఆమెకు వినిపించదని గుర్తుకు వచ్చింది. గబగబా జేబుల్లోంచి తెల్లకాగితం తీసి పెన్నుతో – "నీ కృషికే ఈ అవార్డు వచ్చింది. నిరాశతో కుంగిపోని నీ ధైర్యానికి వచ్చింది... ఏదైనా సాధించగలనని నిరూపించే నీ పట్టుదలకు వచ్చింది. బధిరురాలు కాదు ప్రపంచ విజేత అని అనిపించుకోవాలన్న నీ పట్టుదలకు వచ్చింది. తల్లిదండ్రులకు పుత్రికోత్సాహం కలిగించాలన్న నీ ఉత్సాహానికి వచ్చింది. రంజని అందరి లాంటిది కాదు అని నిన్ను నీవు నిరూపించుకోవాలని చేసిన ప్రయత్నానికి ఫలితం వచ్చింది. ముమ్మాటికీ ఈ అర్జున్ అవార్డు నీదేనమ్మా...!" అని రాశాడు రామానుజం.

తండ్రి రాసిన కాగితాన్ని ఆతృతగా చదివింది. ఒక్కో వాక్యం చదువుతుంటే ఉబికే కన్నీళ్లతో నీటిపొర అడ్డువచ్చింది. తుడుచుకుని మరీ చదివింది. నోటి నుంచి ఏ మాటా రాలేదు... కళ్ల నుంచి మరోసారి కన్నీళ్లొచ్చాయి. ✦

సంపద సృష్టి ఫలం

(10వ పేజీ తరువాయి)

కొడుకు. తమ్ముళ్లనీ, అక్కచెల్లెళ్లనీ పిలిచి విషయం చెప్పాడు పెద్దకొడుకు.

అందరూ కూలీనాలీ చేసుకునేవాళ్ళు. వాళ్ల సంసారాలే వాళ్ళకి భారమైన వాళ్ళు. తల్లి ఆపరేషన్‌కి కొడుకులూ, కూతుళ్ళూ అందరూ కలిసిశక్తి మేరకు డబ్బు వసూలు చేస్తే ఐదువేలు కూడాయి. ఇంకా ఐదువేలు కొరత.

అన్నమ్మ వెళ్ళి లచ్చుమయ్యకి విషయం చెప్పి డబ్బు అడిగింది.

"నా దగ్గిర ఇప్పుడు అంతడబ్బు ఎక్కడ వుందే అన్నాం? నీకా వయసు వుడిగిపోయింది. దిగే పొద్దు కానీ ఎక్కే పొద్దుకాదు. బిడ్డలు అందరికీ పెళ్ళిళ్ళు చేసి ఇంటివాళ్ళని చేశావు. ఇంకా ఎందుకే తాపత్రయం ? ఉండి ఏం వుద్ధరించాలే ! ఎప్పుడో ఒకప్పుడు అందరం పోయేవాళ్లమే కదా ! ఉండి ఉన్నోళ్ళని ఇబ్బందిపెట్టడం ఎందుకు ? వాళ్ళకి ఐదువేలు ఎందుకు అనవసరపు ఖర్చు ? వాళ్ల నోటి దగ్గర డబ్బు ఎందుకే పాడుచేసేది ? మందులు వాడుకో, అదే తగ్గిద్దిలే ! ఆపరేషన్ ఎందుకు ?" అన్నాడు లచ్చుమయ్య.

నిలువునా కృంగిపోయింది అన్నమ్మ
ఆమె జీవిత పర్యంతం శ్రమ చేసిన మనిషి
శ్రమ జీవులకి ప్రతీక ఆమె
శ్రమ అంటే సంపదే ! ఆమె అపారమైన సంపదని సృష్టించింది.

ఆమె నాటిన బత్తాయి చెట్టు ఫలాలు ఎందరో మహానుభావులు తిన్నారు. వ్యవసాయం ఎందుకు దండగ, కంప్యూటర్లూ, కరెన్సీలూ తింటే చాలని చెప్తున్న పాలకుల కడుపులోనికి ఒక్కసారైనా ఆమె చేతితో నాట్లు పడిన ధాన్యం పోయే వుంటుంది. అన్నమ్మ కష్టంతో పండిన మధురమైన మామిడిఫలాలు సంపదలతో తులతూగే నగరవాసులు మధురంగా తినేవున్నారు. అన్నమ్మ చెమటచుక్కలే కొబ్బరినీళ్ళుగా రూపాంతరం చెందిన బోండాల్ని సేవించకుండా వున్నారా ?

అంత గొప్ప సంపద సృష్టించిన అన్నమ్మకి ఇవ్వాళ ఆరోగ్యం బాగోలేకపోతే ఏ పాలకుడూ పట్టించుకోలేదు. వాళ్లు పట్టించుకోరు కూడా !

ఆమె స్వేదంతో పెద్ద పెద్ద కోర్సులు చదువుకున్న డాక్టర్లు ఇంగ్లాండ్, అమెరికాలాంటి దేశాలకి వలసలు పోయారు. ఉన్నవాళ్లు రోగులకి చుక్కల్ని చూపే ఆస్పత్రులకి అంకితమయ్యారు. మిగిలినవాళ్లు జలగల్లా జనం నెత్తురు పీలుస్తున్నారు.

మన పాలకులు అనుభవిస్తున్న విలాసవంతమైన జీవితాలు ఎవరి కష్ట ఫలితం ? వాళ్లకి అంతటి సకలసౌకర్యాలు ఎలా అమరుతున్నాయి ?

సంపద సృష్టిలో ఎలాంటి పాత్రలేని పరాన్నభుక్కులు, ప్రజల సొమ్ము పందికొక్కుల్లా తింటున్న పాలకులు అన్నమ్మలాంటి అభాగ్యులకి, జాతీయసంపద పెంపుదలలో కీలకపాత్ర పోషించిన శ్రమజీవులకి కనీస వైద్యసౌకర్యం కూడా అందకుండా యూజర్‌ఛార్జీల పేరిట వాళ్ళ ప్రాణాలు నిలువునా తీయడానికి ఏ మాత్రం వెనుకంజ వేయడం లేదు.

అన్నమ్మ కుటుంబం స్వేదంతోనే కుబేరుడైన లచ్చుమయ్యకి ఇవ్వాళ వాళ్ల శ్రమ కనపడలేదు, అది కనపడదు.

అస్వస్థతకి లోనైనా అన్నమ్మ సరైన వైద్యం లభించక చివరికి మంచంలో పడి రోజులు లెక్కించుకుంటోంది. ✦

బంగారు కొండ...

లక్ష్మి

పెళ్ళయిన కొత్త రోజుల్లో– కొన్ని తమాషాలు జరుగుతుంటాయి!

ఆమె పుట్టింటికి వెళ్ళిన కారణంగా–

అతను ఒంటరివాడవుతాడు!

పెళ్ళికాక ముందు ఒంటరి బతుకు బాగానే వుండేది. అద్దె ఇంటో ఒంటరిగానే వుండేవాడు. వంటొచ్చిన మగాడు గనక – తన వంట తానే చేసుకునే వాడు! వెరైటీ కోసం అప్పుడప్పుడు బాబాయి హోటల్లో చెయ్యి కడుక్కునే వాడు!

అప్పుడప్పుడు భోం చేయడం వల్ల – బాబాయి చేసిన ఆకు కూరలు అద్భుతంగా వుండేవి. వేపాకు కూరతో వంట చేసినా – అన్ని ముద్దలూ ఆ కూరతోనే కలుపుకుని ఆబగా తినేవాడు!

రుచి కొత్తగా వుండటంతో – ఆ వంటకం యొక్క వివరాలు అడిగేవాడు. వ్యాపార రహస్యం చెప్పడం పద్ధతికాదని బాబాయి మందలించేవాడు!

అడిగి భంగపడటం ఇష్టంలేని కారణంగా – ఇకముందు అడక్కూడదని ఎప్పటికప్పుడు అనుకునేవాడు!

బోరు కొడితే సినీమాకెళ్ళేవాడు. బద్ధకంగా వుంటే ముసుగుతన్ని తొంగునే వాడు!

తోచనప్పుడు టాంక్‌బండ్ మీదికెళ్ళేవాడు!

లుంబినీ పార్కు వేపు నడిచేవాడు!

అక్కడ ఆడామగా కనిపించేవారు. వాళ్ళని చూసి పుణ్యం కట్టుకోవాలనే కోరిక తనకి లేకపోయినా – వాళ్ళు తమని ఆబగా చూసే విధంగా ఆకట్టుకునే వారు!

స్కూటరు మీద యువజంట జోరు మీద వున్నప్పుడు తన స్కూటరు మీద తాను ఒక్కడే వున్నందుకు బరువుగా నిట్టూర్చేవాడు!

తన వెనక కూచుని తనని గట్టిగా వాటేసుకునే తలోదరి ఎవరో, ఎక్కడుందో వగైరా వివరాలు చెప్పమని పంచభూతాల్నీ ప్రశ్నించేవాడు. బహుశా అవి సరైన సమాధానం చెప్పే వుంటాయని నమ్మేవాడు!

కాకపోతే–

తనకి సంస్కృత భాషతో టచ్ లేకపోవడం వల్ల ఏమి చెప్పేయో అర్థం చేసుకోలేకపోయేనని సరిపెట్టుకునే వాడు!

నిద్రలోకి జారుకుంటే చాలు!

రకరకాల కలలొచ్చేవి!

అన్నీ తియ్యటి కలలే! టెక్నికలర్ కలలు! ఆ కలలు పదిమందికీ చెప్పుకోడానికి సెన్సారు నిబంధనలు అంగీకరించవు! కేవలం గుండెను పండించుకునేందుకు మాత్రమే ఉపకరించేవి!

ఎన్నాళ్ళు గుండెను పండించుకుంటూ బతకాలి?

తన పెళ్ళి విషయం తల్లిదండ్రులు పట్టించుకోవాలి! ఏ వయస్సుకి ఆ ముచ్చట అనే థియరీని వాళ్ళు గౌరవించాలి! ఆ సూచనలు కనిపించడం లేదు!

అసలు –

తమకి పెళ్ళీడుకొచ్చిన సుపుత్రుడున్నాడనే ఇంగితం అమ్మానాన్నలు మరిచిపోయినట్టున్నారు. అందుకే తన పెళ్ళి ప్రయత్నాలకు నీళ్ళొదిలేసి నిశ్చింతగా వున్నారు!

నాన్న మిలట్రీ మనిషి!

ఏది జరిగినా రూలు ప్రకారం జరగాలంటాడు. నాన్నా నాకు అర్జంటుగా పెళ్ళి చెయ్యమని అడగాల్సింది – పెళ్ళీడు కొచ్చిన కొడుకంటాడు. ఆ కొడుకు అడిగితేనే గాని తగిన సంబంధం వెతికే పని పెట్టుకోనంటాడు!

నా పెళ్ళి వేగిరం చేసేయండని సిగ్గువిడిచి ఏ కొడుకు మాత్రం చెప్పగలడు?

పోనీ–

కన్నతల్లయినా పట్టించుకుంటుందా అంటే అదీలేదు. ఆవిడకి నాన్న అంటే గొప్ప గాబరా! నోరు విప్పి ఆయనకి ఏ మాటా చెప్పలేదు. చెప్పినందుకు ఉరిశిక్ష వేయకపోయినా – ఆ సాహసానికి కళ్ళెర్ర చేసి చూస్తాడు!

ఈ నేపథ్యంలో–

తనని తాతయ్యా బామ్మలే ఆదుకున్నారు!

వాళ్ళ పుణ్యమాని – తన పెళ్ళి విషయమై నాన్నమీద వాళ్ళ ఒత్తిడి ఎక్కువయ్యింది. మేము సుఖంగా కాలం చేయాలంటే – బంగారు కొండకి త్వరగా పెళ్ళి చేయమని రిక్వెస్టు చేసేరు. ఆర్డరు వేసేరు. అల్టిమేటమిచ్చేరు!

బంగారు కొండకి సకాలంలోనే పెళ్ళయ్యింది!

పెళ్ళయింతర్వాత–

బంగారుకొండ బతుకు ఎంతో వైభవంగా గడుస్తోంది!

అద్దె యింటో ఒంటరి బతుక్కి తెరపడిపోయింది!

ఆఫీసుకి సెలవు పెట్టడాలెక్కువయ్యేయి. లేటుగా ఆఫీసుకి రావడం ఎర్లీగా వెళ్ళిపోవడం రొటీనైపోయింది! నీ వరసేం బాగోలేదని సీనియర్లు మందలిస్తే దులుపుకోడం మామూలైపోయింది!

తాను వండుకుంటున్న గడ్డి తానే తినవలసిన ఖర్మ తప్పింది. బాబాయి హోటల్లో వేపాకు వేపుడ్నించి బయటపడి ఆమెతోపాటు చుక్కల హోటల్లో చెయ్యి కడుగుతున్నాడు!

ఏతావాతా–

పెళ్ళికాక మునుపు అందమైన కలలు నిద్రలోనే వచ్చేవి!

పెళ్ళయింతర్వాత ఏది కలో, ఏది నిజమో తెలీకుండా పోతోంది!

ఇట్లా ఎన్నాళ్ళు?

తన ఇంటో ఉయ్యాల ఏర్పాట్లు జరుగుతున్నప్పుడు బంగారు కొండ కూడా తన కోసం ఒక ఉయ్యాల వెతుక్కునే పనిలో బిజీగా వుంటాడు!

ఈ విషయం తన భార్యకి తెలీకుండా జాగ్రత్త పడతాడు. ఈ దశలోకూడా బంగారు కొండ ఆఫీసుకి సెలవలు పెట్టడాలు ఎక్కువవుతాయి! లేటుగా ఆఫీసుకి రావడం, ఎర్లీగా వెళ్ళిపోవడం రొటీనైపోతుంది! నీ వరసేం బాగోలేదని సీనియర్లు మందలించే ముందు – బంగారుకొండ భార్యామణి పుట్టింటో వుందని తెలిసి దీని భావమేమి తిరుమలేశ అనే టైపులో ఒకరిమొహాలొకరు చూసుకుంటారు!

బోగస్ ఫోకస్

రుక్మిణి

"బావోయ్. బావోయ్.. బోగస్ అంటే ఏందిబావా?" సోమయ్య అంగలారుస్తూ వురికి వచ్చాడు. పచ్చబాబు కుతకుత వుడికి పోతుండటంతో నీరుగారి నీరసంగా కూలబడి పోయాడు. తర్వాత కూడదీసుకుని "అదేంటిబావా... మంటమీదున్నావ్! అక్కయ్యగానీ కాకతీసిందా?

తర్వాత బాబుగారి గాండ్రింపుకు నోరు టక్కున మూసేసుకున్నాడు. ఒరే నువ్వుత్తబోగస్! మీ అక్కా అంతే - ఛ..ఛ.. ఏం మనుషుల్రా మీరు - చేసిన మేలు మరిచే సరుకు - చెత్త.. అసలు నిన్నూ.. మీ అక్కనుకాదురా అనాల్సింది.. జనంతీరే అట్ల మారిపోయింది - ఏం ప్రపంచంరా ఇదీ... విశ్వాసంలేదు. అందుకు ఇట్లా భూభారం పెరిగి పోతుందీ.. అనిపెద్దలు చెప్పనే చెప్పారు. అసలు ప్రజలే బోగస్‌రా! పచ్చ బాబు హూంకరించి గుడ్లురిమి ముక్కులు ఉబ్బరించాడు.

"జనాలేంది బావా.. ఎవడైనా ఏమన్నా వాగాడా.. తోలుతీసి పందిరి గుంజకు వేలాడదీస్తా...!" కుర్చీ మీద నుండి లేచి సోమయ్య తొడలు బాదుకున్నాడు. దాంతో బాబుగారు కాస్తంత శాంతించాడు.

"అదికాదురా.. జనంగొర్రెలు.. మనం ఇంతగా రాష్ట్రాన్ని ప్రపంచంలోనే ముందుకు తీసకపోవడానికి ఎన్నెన్ని పథకాలు అమలు చేసినం! మన చెంద్రబాబుగారు రోజుకు పద్దెనిమిదిగంటలు.. మూడు ఇడ్లీలతో ఓట్లకోసం హెలికాప్టరెక్కి చక్కర్లు కొడుతున్నా కనీస జ్ఞానం కూడా లేకుండా కోర్కెలు.. వూరేగింపులు.. సమ్మెలు..ధర్నాలు.. ఏంబాగాలేదు-!" అని బాబుగారు వైరాగ్యాన్ని ఒలకబోసి కూలబడిపోయారు - సోమయ్యకు కాస్తంత పట్టు దొరికినట్లయింది-

"సరెగాని బావా.. ఓ రెండునెల్ల కిందట అన్ని జిల్లాల్లో వేగంగా ఓటర్లను చేర్పించండి.. ఎక్కువ కొత్త ఓటర్లను చేర్పించిన వాండ్లకు మంచి గ్రేడింగు లిస్తానని బాబుగారు వూదరేసిరి - పచ్చచొక్కాల నాయకులు లగాయించి అయినవాడ్ని.. బొడ్డూడనివాడ్ని హవ్వ. బడిపోరగాండ్లని కూడా బోగస్ ఓటర్లుగా చేర్పించిరి.

పచ్చబాబు విభ్రాంతుడై నోరువెళ్ళబెట్టి వింటున్నాడు-

"బావా..ఒక గ్రామంలో వందమంది జనాభాకు నూట ఇరవైమంది ఓటర్లా.. అరె.. చచ్చిన వాండ్ల పేర్లూ.. ఆ ఊళ్ళో లేని వాండ్ల పేర్లూ ఎక్కిస్తే మరి జనం వూరుకుంటారా..

"కాదులేవో... గతంలో అవతలవాండ్లు కూడా చేర్పించిన వాండ్లే.. పత్తిత్తులేంకాదు!"

"గదే.. అట్లా అని బొమికెలు మెడలో వేసుకుని తిరిగితే ఎట్లా.. మొత్తం కోటిన్నర బోగస్ ఓట్లు..హవ్వ..!" సోమయ్య బుగ్గలు నొక్కుకున్నాడు.

"ఒరే - మనరాష్ట్రంలో కుటుంబ నియంత్రణం విపరీతంగా మన గవర్మెంటు డాక్టర్లు చేసి పారేస్తే పుట్టే పోరగాండ్ల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది గదా! మరి పెరిగిపోయిన వాండ్లందరూ కొత్త ఓటర్లే గదా.. అదీ కథ!"

సోమయ్య కిసకిస నవ్వాడు - "బోగస్ ఓటర్లను తీసిపారేసి గ్రామసభలు పెట్టి తేల్చుకోవాలని ప్రజలడుగుతుంటే మరి మీకెందుకంత కోసం!" కవ్వింపుగా అడిగాడు.

బాబుగారు అంతెత్తున మండిపడ్డాడు. "అదే.. రాజకీయం చేయడమంటే అదే.. అంటే అసలు ఓటర్లను కూడా వూడబీకమని ఈ కుట్ర! బోగసు ఓట్లు అంతా అబద్ధం! "కీసరబాసరగా బాబుగారు అరిచి అయాసపడిపోయారు-

"సరెబావా.. అసలు మన గ్రామంలో జనాలు ఓట్లు సరిగ్గా వేసుకుంటారని నాకు నమ్మకం లేదుగానీ.. అసలు బోగస్ అంటే ఏందిబావా!"

పచ్చబాబు పండ్లు నూరాడు - "అరె! మళ్ళీ అదేమాట! సర్సరె.. బోగసంటే జూటా.. డూప్లికేట్..కేటు..నకిలీ..

సోమయ్య సన్నగా ఈలవేశాడు - "అదేబావా.. ఈ నకిలీ స్టాంపుల గోలేటి! యమ్మెల్లే గారే స్వయంగా ఇరుక్కుపోయిరి."

"అందుకే ఆయన్ని మేం పార్టీ నుండి సస్పెండుచేశాం! పోలీసుల్ని..హోంగార్డుల్ని దీన్లో సస్పెండు చేశాం గదా!"

సోమయ్య ఆకేకలకు అదురుకుని చిన్నబుచ్చుకున్నాడు -" సరెగాని బావా.. ఈ మెడికల్ కాలేజీలన్నీ ప్రైవేటు బోగసనీ.. కేటు పడకలు..కిరాయికివచ్చిన పేషంట్లతో నడిపే ప్రెవేటు బోగస్ కాలేజీలు..ఫ్చ..లాభం లేదుబావా..!" సోమయ్య గుండెలుబాదుకున్నాడు -

"నోర్ముయ్ - రాష్ట్రం ఇంత అభివృద్ధి చెంది ముందుకు పోతుంటే అంతా బోగస్సంటావా.. ఆరోగ్య రాష్ట్రం.. ఆఁ.. అరె అటు రైతులను చూడు.. రైతుమిత్ర..రైతు క్లబ్బులు.. ఇంటర్నెట్ యవసాయం.. నీరు..మీరు.. ఇంకుడు గుంతలు..

సోమయ్య గట్టిగా చెవులు మూసుకున్నాడు- "ఇదంతా బోగస్ బావా.. బోగస్ కానిది ఏంటంటే - దిక్కుమొక్కులేక రెండువేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడమే.. అదే కచ్చితమైన నికార్సయిన నిజం! ఈ బోగస్ పథకాలతో నిజంగా జనం విసిగి పోయారు."

పచ్చబాబు పండ్లు ఫటపటకొరికాడు -" ఒరే.. ఈ బోగస్ ప్రచారంతో ఎవరేం చేయలేర్రా కోటివరాలను కోటిన్నరకు పెంచిందీ బోగస్సేనా.. చెప్పు.. రేషన్‌కార్డులు.. సైకిళ్ళు.. సెల్‌ఫోన్లు..

"ఆగుబావా.. బోగసంటే పనికిరానివి కూడా బోగసే! వేస్టే! అవతల తింటానికి తిండిలేక పేదలు వలసలు పోతున్నారు. నువ్వేమో బిందుసేద్యం అంటావే! పోరగాండ్లకు తాగను గంజిలేదు - బాలకార్మిక పథకమంటావ్! అబ్బో - మనరాష్ట్రంలో నీళ్ళు దొరక్కున్నా 'బీరు' పీపాలకొద్దీ దొరుకుతున్నది మాత్రం పరమసత్యం బావా.. "అంతేమరి! ఈ నిష్ఠురాలకేం.

ఏదైనా పటిష్టంగా అమలుచేస్తే కడుపు మంట - ఆదాయం పెంచుకోకపోతే అభివృద్ధి ఎట్లా? ఒరే.. అసలు ఈ రాష్ట్రంలో అభివృద్ధంతా బోగసే అంటావ్..ఆఁ.." అని గదిరించాడు -

"అబ్బెబ్బే.. అభివృద్ధంటే" బాగానే జరిగింది - వింటానంటే చెప్తా..బావా-మద్యం వ్యాపారం పెచ్చుమీరి పోయింది. ఎయిడ్స్ కేసులకు ఎదురులేదు - నిరక్షరాస్యతలో మనం ముందుకు ముందుకు పోతున్నాం! బడా వ్యాపారస్తులకు వేలకోట్ల రూపాయల విలువగల భూముల్ని అప్పనంగా అందిస్తున్నాం! ఇంజనీరింగు కాలేజీలను ప్రైవేటు వాండ్లకు కట్టబెట్టి పోరగాండ్ల తల్లిదండ్రులనుండి కోట్లు గుంజుతున్నారు - వున్న వుద్యోగాలు వూడబీకుతున్నారు - ఇదంతా బోగస్సని నేనెట్లా అంటనుబావా - అంతా నిజం.. పచ్చి నిజం!"

దీన్లోని తిరకాసు అర్థంగాక బాబుగారు బ్రహ్మాండంగా ఆనంద పడిపోయి తృప్తిగా నిట్టూర్చాడు -

"మరి బోగసంటే ఏంట్రా బామ్మర్దీ" అప్యాయంగా బాబుగారు సోమయ్యను అడిగాడు -

"అబ్బే - ప్రపంచబ్యాంకునుండి తెచ్చిన అరవైవేలకోట్ల రూపాయలతో అంతా అభివృద్ధే జరిగిందనడం బోగస్సు.. పనికి ఆహారపథకం బియ్యం పచ్చచొక్కాలకు రాకుండా పేద జనాలకే చెందాయనడం కూడా బోగస్సే.. ఇంకా... పచ్చబాబు పండ్లు పటపట నూరుతూ కూలబడిపోయాడు! ✦

ముదిగంటి సుజాతారెడ్డి

నా స్నేహితురాలు మాధవి ఈ మధ్య అమెరికా నుంచి వచ్చింది. ఆ ముచ్చట్లు ఈ ముచ్చట్లు ఎన్నో మాట్లాడుకున్నాం. మధ్యలో మాధవి మాటలు భాషమీదికి మళ్లాయి. "ఈ కిచిడీ భాష వినలేక చస్తున్నానే సుశ్మీ?" అంది మాధవి విసుగుకోపం కలిసిన స్వరంతో

కిచిడీ భాషలు

"కిచిడీ భాషా ? అదేంటే?–" అడిగాన్నేను.

"అదేనే! ఇంగ్లీషులో తెలుగు, తెలుగులో ఇంగ్లీషు, తెలుగు ఇంగ్లీషులో హిందీ!... ఎప్పుడు ఏ భాష మాట్లాడుతున్నారో తెలియటంలేదు! నాకైతే ఇన్నేండ్ల తర్వాత వచ్చాను కద!–అంతా గందరగోళంగా వుంది!" అంది మాధవి నొసలు మీద వేళ్ళతో నొక్కుకుంటూ.

పాపం! ఈ లాంగ్వేజి స్పీకింగ్ దానికి తలనొప్పిగా వుంది!– అనుకున్నాను మనస్సులో.

"అదికాదు మాధవీ! కాలేజీల్లో యువత ఆ విధంగా మాట్లాడుతున్నారనీ... రేడియో టీవీలల్లో కూడా అదే కిచిడీ భాషను వాడుతున్నారు. అది నేటి ఫ్యాషన్!" అన్నాన్నేను చిరునవ్వుతో.

"ఏం ఫాషనో! భాషతో కుస్తీ ఏంది!– నాతో నా అమెరికన్ ఫ్రెండు వచ్చింది ఇండియా చూస్తానని. అది ఈ భాషల పులగంతో చచ్చిపోయిందనుకో! ఊరు చూస్తానని టూరిస్టు బస్సులో పోయింది. ఊరు చూపించేగైడు ఇంగ్లీషులో మొదలుపెట్టి హఠాత్తుగా హిందీలోకి మారిపోతుంది. మళ్ళీ హిందీలోంచి ఇంగ్లీషులోకి. ఏదో కొందామని షాపుకుపోతే సేల్స్‌మ్యాన్ ఇంగ్లీషులోనే మాట్లాడాడు కాని మధ్య మధ్య హిందీ వాక్యాలు! అదంతా ఏ భాషో అర్థం కాలేదు దానికి. మొదలే మన ఇంగ్లీషు యాస వేరు! ఆ యాసతో హిందీ తెలుగులు కలిపే సరికి ఇదేం భాషరాబాబూ! అనివిస్తుపోయింది! దానికే కాదు నాకూ ఆ కిచిడీ భాష వినటం అలవాటు లేదు కద! నాకూ గందరగోళంగానే వుంది." అంది మాధవి చిరాకుపడుతూ. "పాప్ మ్యూజిక్ వినిపించే టీవీ ఛానెళ్ళు చూడాలి! ఇంగ్లీషు నుంచి హిందీకి, హిందీలోంచి ఇంగ్లీషులోకి మారిపోతూ వ్యాఖ్యానం, ఇంటర్వ్యూలు విన్పిస్తుంటారు. ఆ గంతులువేసే భాష అలవాటు వుంటే తప్ప అనుసరించలేం. ఇక ఈ మధ్య కొత్తగా యూత్ ప్రోగ్రామ్‌లని రేడియోలో సంగీతకార్యక్రమాలు పెడ్తున్నారు. ఇక అక్కడ తెలుగు ఇంగ్లీషు హిందీ ఉర్దూ భాషల కిచిడీ !

అన్ని భాషలు వస్తే తప్ప ఆ ప్రోగ్రామ్ ఆనందించలేము!" అన్నాన్నేను. "అయినా అటువంటి భాషల సమ్మేళనంతో ఏ ఒక్క భాషరాని భాషా దారిద్ర్యం వస్తుందేమో! ఏదో ఒక్క భాషలో వుంటే మంచిదేమో! లేకపోతే ఏ భాషలో సరిగ్గా ఓ ఐదు నిమిషాలు శుద్ధంగా మాట్లాడలేని పరిస్థితికి యువత అలవాటుపడిపోతారు. ఇక ఇట్లా మాట్లాడటం ఫ్యాషన్ అని మరికొందరు దాన్ని అనుసరిస్తారు!.." "అంతే అవుతుంది మరి! – "అన్నాన్నేను. మళ్ళీ మాధవి అందుకుంది –

"భారతీయులకు చాలామందికి రెండు భాషలు, రెండు కంటె ఎక్కువ భాషలు రావటం సర్వసామాన్యం అని అందరూ అనుకుంటారు. సాంస్కృతికంగా, భౌగోళికంగా మనకు ఆవిధంగా భాషలు పట్టుపడుతుంటాయి. నిజమే! కాని నాలుగు భాషలు వస్తాయి కదా అని అన్ని భాషలను కలిపి మాట్లాడటం ఎదుటి వాళ్ళను గందరగోళంలో ముంచటం తప్ప వేరే ఏం ప్రయోజనం లేదు. మాతృభాషలో మాట్లాడుతూ మాట్లాడుతూ ఎప్పుడో ఆవేశమో ఆనందమో వ్యక్తం చేయటానికి ఇంగ్లీషులోకి దిగిపోతారు! వెంటనే మళ్ళీ వెనక్కు మాతృభాషలోకి – హా దేవుడా! ఈ భాషల కలగాపులగం భరించలేకుండా వున్నాన్నేను" అంది మాధవి రెండు చెవుల మీద అరచేతులు వేసి నొక్కుకుంటూ. నాకు దాన్ని చూస్తే నవ్వు వచ్చింది. కాని వెంటనే అది చెప్పేది నిజమే అని చెప్పి గంభీరమైపోయాను.

"మాధవీ! నువ్వనేది అక్షరాలా సత్యం. ఎన్ని భాషలు వచ్చినా – ఏదో ఒక భాషలో మాట్లాడాలి. ఒక భాషలోంచి మరో భాషలోకి మారిపోతూ, ఒక భాషలో మాట్లాడ్తూ మరో భాషా పదాలను గుప్పించటం సరియైన పద్ధతి కాదు. అట్లా మాట్లాడటాన్ని ఇటువంటి కిచిడీ భాషల ప్రోగ్రామ్‌లు ప్రోత్సహిస్తున్నాయి తప్ప వేరే ఏం లేదు. చివరకు ఏ ఒక్క భాషలో స్వచ్ఛంగా మాట్లాడటం అలవాటులేని పరిస్థితి ఏర్పడుతుంది. ఏ భాషలో మాట్లాడాలి. ఎన్ని భాషలు వచ్చినా ఒక భాషను మాట్లాడేటప్పుడు మరో భాషా పదాలను గుప్పించటం పద్ధతి కాదు. దాంతో భాషా ప్రావీణ్యం భావ వ్యక్తీకరణలు దెబ్బతింటాయి. అయినా ఎదుటి వాళ్ళకు అర్థమౌతున్నదా లేదా అని గమనించ కుండా రకరకాల భాషలను కలబోసి మాట్లాడటం సరైన పద్ధతి కాదు. ఈ మధ్య కొన్ని హాలీవుడ్ హిందీ, తెలుగు సినిమాలు వచ్చాయి. వాటిల్లో ఇదే భాష! ఇంగ్లీషు హిందీ, ఇంగ్లీషు తెలుగులు కలబోసి మాట్లాడటం!" నా మాటలు ఓపికగా విన్నది మాధవి.

"సుశ్మీ! నాకు ఈ విధంగా భాషలు కలిపి కిచిడీ భాషను మాట్లాడటం అసలే నచ్చలేదు! నా వంటి వాళ్ళకు అది అర్థంకాదు. వినటానికి కర్ణకఠోరంగా వుంది కూడా!" మరోసారి అరచేతులను చెవుల మీద కప్పుకొని చిరునవ్వుతో అంది మాధవి. ✦

బయటకు కనిపించని గాయాలు - చికిత్స

చర్మంగానీ, మ్యూకస్ పొరగానీ చిట్లకుండా, వస్తువుల వలన తగిలే దెబ్బల్ని కనపడని దెబ్బలు అనవచ్చు. శరీరంలోని ఏ భాగానికైనా సరే (తల, మెదడు కూడా) తగిలే కమిలిన దెబ్బలు, బెణికిన స్నాయువులు, తప్పిన కీళ్ళు, చర్మం బాగానే వుండి చీలిన కండరాలు, ఛాతీ ఉదరంలోని లోపలి భాగాలకు తగిలేవీ, విరిగిన ఎముకలు, ఇటువంటివన్నీ కనపడని దెబ్బలే.

పదునులేని వాటితో కొట్టినా, ఎత్తు నుండి పడినా కమిలిన దెబ్బలు అవుతాయి. దెబ్బ తగిలిన చోట నొప్పి వుంటుంది. క్రమంగా కొద్ది రోజులలో దెబ్బ తగిలిన చోట నీలంగా మారుతుంది.

ప్రథమ చికిత్స : నొప్పి తగ్గటానికీ, ఒకవేళ బయటకు కనిపించని రక్తస్రావం వుంటే దాన్ని అరికట్టేందుకూ దెబ్బ తగిలిన చోటును కదలకుండా చేయాలి. ఆ ప్రదేశం ఎత్తుగా వుండేట్లు చేసి ఐస్‌బాగ్‌ను ఉపయోగించి చల్లబరచాలి. చల్లదనం వలన రక్తనాళాలు కుంచించుకుపోయి రక్తస్రావం తగ్గిపోతుంది. రెండు, మూడు రోజుల తర్వాత వేడి నీటి కాపు పెడితే గడ్డకట్టిపోయిన రక్తం వలన ఏ ఇబ్బందీ లేకుండాపోతుంది. నీలపురంగు కూడా క్రమంగా తగ్గిపోతుంది.

వేడిమి కలిగించేటందుకు హాట్ కంప్రెస్‌ను (ఫోమెన్‌టేషన్) కూడా వాడవచ్చు. మడిచిన గుడ్డను ముందుగా నీటిలోనూ, తర్వాత 8 శాతం సర్జికల్ స్పిరిట్‌లో గానీ, కర్పూర తైలంతో గానీ ముంచాలి. పూర్తిగా పిండి, దెబ్బ తగిలిన చర్మంపైన వుంచాలి. దానిపైన కొంచెం పెద్దదైన ఆయిల్ పేపర్ వుంచి, దానిపైన దళసరైన కాటన్‌ఫూల్ పెట్టి, గాజు గుడ్డ చుట్టి కొద్దిగా బిగించి ముడి వేయాలి. ఆరునుండి ఎనిమిది గంటల పాటు దాన్నలాగే వుంచాలి. ఈ లోపల ఆ ప్రాంతపు చెమ్మ అంతా ఆరిపోతుంది. హాట్ కంప్రెస్‌ను తీసివేశాక ఆల్కహాల్‌తో ఆ ప్రాంతాన్ని శుభ్రపరచాలి.

స్నాయువుల బెణుకు, బెణకడం చాలా తరచుగా జరుగుతూ వుంటుంది. వాటంలేని కదలిక వల్ల కీళ్ళపై ఒత్తిడి పడుతుంది. మెలి దిప్పినట్లవుతుంది. ఒక్కసారి కీలు పరిమితిని దాటిన కదలిక కీళ్ళతో వుండే కేప్సూల్‌ను గానీ, స్నాయువులను గానీ చిరిగేట్లు చేస్తుంది. కీళ్ళు దాని వలన నొప్పిచేసి వాచిపోతాయి. అయితే వాపు వలన కీళ్ళరూపం సాధారణంగా కనిపించేటంతగా మారదు. బెణికిన కాలినో, చేతినో ఉపయోగించు కోగలుగుతారు. కాని ఇబ్బందిగా వుంటుంది. కాలు బెణికితే ఆ పాదం పైన బరువు మోపాలన్నా, బెణికిన చేతిని కదల్చాలన్నా కష్టంగా వుంటుంది. కొన్ని రోజుల తర్వాత చర్మం కమిలి పోయి నీలంగానో, నల్లగానో మారుతుంది.

ప్రథమ చికిత్స : బెణికిన చేతినో, కాలినో కదలకుండా చేయాలి. (చేయి బెణికితే ముక్కోణపు కట్టు వేసీ, చీలమండ దగ్గర బెణికితే గట్టిగా కట్టు కట్టిగానీ) రెండుమూడు రోజుల తర్వాత చికిత్స ప్రారంభం చేయాలి (హాట్ కంప్రెస్, వేడి నీటికాపు, తోమడం వంటివి).

కీళ్ళు తొలగడం, బెణుకుకంటే తీవ్రమైంది. కీలుపై ఉండే మాంసపు తొడుగు (కేప్సూల్) చిరిగిపోయి ఆ కీలులో కలిసే ఎముకలు



దూరంగా జరుగుతాయి.

ప్రథమ చికిత్స : అవయవం కదలకుండా ఉండేలా కట్టు కట్టి గానీ, స్ప్లింట్ వేసిగాని తొలగిన కీలు పని చెయ్యడం కోసం దగ్గరలో వున్న ఆసుపత్రికి తరలించాలి.

విరిగిన ఎముకలు : ఎముకలు విరిగితే బయటకు కనిపించవచ్చు. కనిపించకపోవచ్చు. బయటకు కనిపించే విధంగా (ఓపెన్ ఫ్రాక్చర్) విరిగితే చర్మం కూడా దెబ్బతింటుంది. కనుక మరింత ప్రమాదకరం. చర్మానికి అయిన గాయంలోకి సూక్ష్మజీవులు ప్రవేశించి వాటివలన చీము పట్టడం, ధనుర్వాతం, గేస్ గేంగ్రీన్ వంటి ప్రమాదాలు సంభవించవచ్చు. బయటకు కనిపించని విధంగా విరిగితే చర్మం, మ్యూకస్ పొర బాగానే వుంటాయి. కనుక సూక్ష్మజీవులు బయటి నుండి లోపలికి ప్రవేశించవు.

పొడవైన బోలు ఎముకలు విరిగితే నొప్పి, రక్తస్రావం, వంకరపోవడం, కదలకూడని చోట్ల ఎముకలు కదలడం, శబ్దం రావడం, వాపు, నొప్పి వల్ల కదిలించలేకపోవడం వంటి లక్షణాలుంటాయి.

విరిగిన ఎముక ఏదో ఒక కోణంలో ఒక దాన్నుండి మరొకటి జరిగినందువల్ల ఆ భాగంలో వంకర కనబడుతుంది.

తుపాకీ తూటాల వలన గాయపడి ఎముకలు విరిగితే ఎముకలు తీవ్రంగా దెబ్బతినడమే గాక చుట్టూ వుండే టిష్యూలు కూడా బాగా దెబ్బతింటాయి. విరిగిన ముక్కలు చుట్టూ వుండే టిష్యూలను, నరాలను, రక్తనాళాలను గాయపరుస్తాయి. రక్తం గూడుకట్టిన కండరాలు, గాయంలోకి వెలుపలి నుండి వచ్చి చేరిన మట్టి, గుడ్డ ముక్కలు మొదలైన వాటితో పాటుగా వచ్చే సూక్ష్మజీవులు పెరిగేందుకు చక్కని స్థావరాలవుతాయి.

ప్రథమ చికిత్స : గాయపడిన శరీర భాగాన్ని కదలకుండా చేయాలి. గాయపడిన వ్యక్తిని ఏ ఆసుపత్రికో చేరవేసేటప్పుడు ఈ జాగ్రత్త చాలా అవసరం. విరిగిన ఎముకల భాగాలు కదిలిపోకుండా కట్టుకట్టాలి. ✦

పుస్తక పరిచయం

ప్రామాణిక గ్రంథం కాదు - ప్రచారక గ్రంథం

ఇస్లాం వైశిష్ట్యం, వ్యాప్తి, దాని చుట్టూ అలుముకున్న అపార్థాల మబ్బుల్ని వివరిస్తూ - దేశంలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలు - అవమానాలు తెలియజేస్తూ, ఉజ్వల భవిష్యత్తు కోసం సాంఘిక, ఆర్థిక, రాజకీయాది రంగాల్లో ముస్లింలు చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాల గూర్చి వివరిస్తూ వారికి కర్తవ్య బోధ చేయడానికి ఉద్దేశించినదే "భారతీయ ముస్లిం"లు అనబడే ఈ గ్రంథం. తన ఉద్దేశాలకనుగుణంగానే రచయిత ఎక్కువ భాగం ఆర్.ఎస్.ఎస్. వాదనలను తిప్పికొట్టడానికే తన వాదాన్ని ఈ పుస్తక రూపంలో మన ముందుకు తెచ్చారు. దీన్ని ఒక చారిత్రక గ్రంథంగా మలిచే మహత్తర అవకాశాన్ని ఆయన చేజేతులా వదులుకోవడం విచారకరం. అందుకే మనం ఇంతకుముందు చదివిన చరిత్ర కంటే భిన్నమైన విషయాలను ఇందులో చూడగలుగుతాం. "భారతదేశంపై దండెత్తి వచ్చిన ఖాశింకు బ్రాహ్మణుల ఆధిపత్యంతో విసిగి పోయిన బౌద్ధులు తమ సహాయ సహకారాలనందించి విజయలక్ష్మినందించారు. (పే.6) కత్తిని చూపి బలప్రయోగంతో సామూహిక మతమార్పిడులు జరగలేదనీ, తమ ఉజ్వల భవిష్యత్తు కోసం వివిధ వృత్తుల వారు ఇస్లాంను స్వచ్ఛందంగా స్వీకరించారని (పే.10) నిర్ధారించడం ఎలాంటి సంకేతాలను తెలియజేస్తుందో ఆలోచించాలి. ప్రపంచ చరిత్రలో ఇస్లాం వ్యాప్తికి సంబంధించి అనేక వృత్తాంతాలను పట్టించుకోకుండా, ఏ ఆధారాలతో రచయిత ఈ నిర్ధారణకు వచ్చారో తెలియదు. "ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం - ముందంజలో ముస్లింలు" "దేశ విభజన - కొన్ని వాస్తవాలు" అనే అధ్యాయాల్లో కూడా రచయిత పాక్షిక దృక్పథాన్ని ఆవిష్కరిస్తారు.



భారతీయ ముస్లింలు (నిన్న-నేడు-రేపు)
రచన : షాలీరహంతుల్లా
వెల : రు.40/-, పేజీలు : 87

చరిత్ర నిర్మాణంలో సంయమనం, వివేచన కూడా ముఖ్యమైనవని రచయిత గుర్తించాలి. తన వాదాన్ని బలంగా ప్రతిపా దించాలనే ఉద్దేశంతో కొన్ని అనుచిత వ్యాఖ్యలు, పోలికలు జోడించడం అసంబద్ధంగా వుంది. చరిత్ర కారుడు స్థల, కాలాదులను పరిగణనలోకి తీసుకో వాలి. చరిత్రను, పురాణాలను ఒకే గాటన కట్టి విశ్లేషిస్తే ఎలా?

- కె.పి.అశోక్ కుమార్

భారతదేశపు ఆధునిక చరిత్ర

గతానికి, వర్తమానానికి మధ్య వారధి చరిత్ర. చరిత్ర ఎప్పుడూ కొత్తగా ఆవిష్కరింపబడుతున్న సత్యాలను ప్రామాణికంగా తీసుకొని ఆధునీకరింపబడుతుంది. చరిత్ర ఎప్పుడూ పాలకుల పక్షాన లిఖించబడుతుంది. అది నిజమే అయినా అధికారంలోకి వచ్చిన ఏ పార్టీ అయినా తనకనుకూలంగా చరిత్రను తిరగరాయాలనుకోవడం అవివేకం. ప్రామాణికమైన శాస్త్రీయ పద్ధతిలో రాసే చరిత్రకారులను తప్పించి జాతీయ దురభిమానంతో మత ఛాందసవాదాన్ని రెచ్చగొట్టే విధంగా చరిత్రను తిరగరాయించే అరాచక ధోరణులు ఒకవైపు పెచ్చరిల్లుతున్న దశలో, మార్క్సిస్టు ధోరణిలో రాసే చారిత్రక గ్రంథాల ఆవశ్యకతను ఆహ్వానించాల్సిందే. ఈ దిశగా వెలువడినదే ముక్కామల నాగభూషణంగారి 'భారత స్వాతంత్ర్య సమర చరిత్ర.'

భారత స్వాతంత్ర్య చరిత్ర అనగానే సిపాయిల తిరుగుబాటుతో ప్రారంభించి, స్వాతంత్ర్యం వచ్చే వరకు జరిగిన సంఘటనలను విశ్లేషిస్తూ రాసిన పుస్తకాలే ఎక్కువ. దీనికి భిన్నంగా నాగభూషణంగారు పాశ్చాత్య దండయాత్రలతో వాస్కోడిగామా పోర్చుగీసు చరిత్ర, పాశ్చాత్య కంపెనీల ఆంగ్లేయులు నిలదొక్కుకొని ఆక్రమించుకున్న తీరును అణచివేతను-పీడనను తిరుగుబాటుకు దారితీసిన చక్కగా విశ్లేషించారు.

భారతస్వాతంత్ర్య సమర చరిత్ర
రచన : ముక్కామల నాగభూషణం
వెల : రు.120/-, పేజీలు : 320,
ప్రతులకు : విశాలాంధ్రపబ్లిషింగ్ హౌస్ అన్నిబ్రాంచీలు.

ప్రారంభించారు. అందుకే ప్రవేశంతో ప్రారంభమై ఈ పోటీలో చివరకు క్రమంగా భారతదేశాన్ని వివరించారు. ఆంగ్లేయుల వివరిస్తూ అవి సిపాయిల వైనాన్ని - దాని వైఫల్యాలను భారత జాతీయ కాంగ్రెస్ స్థాపనతో ప్రారంభించి స్వాతంత్ర్య సిద్ధి, గాంధీజీ హత్యతో ఈ పుస్తకం ముగుస్తుంది. జాతీయోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర - వారి త్యాగాలను కూడా ఈ పుస్తకంలో వివరించడం విశేషమే. రాజులు-రాజవంశాల చరిత్రకు భిన్నంగా ఆధునిక చరిత్ర ప్రజల పక్షాన లిఖింపబడుతుందని ఈ స్వాతంత్ర్య చరిత్ర మరోమారు నిరూపించగలిగింది. ఈ పుస్తకం ప్రాముఖ్యతను తెలియజేసే వాఙ్మయ సూచీని, ఈ పుస్తకానికి అనుబంధంగా ఇస్తే బాగుండేది. ముఖచిత్రం మీద రచయిత పేరును తప్పుగా ముద్రించడం ఏం బాగాలేదు. ఈ పుస్తకం పోటీ పరీక్ష విద్యార్థులకు మాత్రమే కాదు, చరిత్ర పట్ల ఆసక్తిగల వాళ్ళు కూడా చదవతగ్గది.

- కె.పి.

స్వీకారం

దళిత చైతన్య లహరి (వ్యాస సంపుటి)
రచన : సవేర; వెల : రు.30/-, **ప్రతులకు** : సరెళ్ళ వేంకటరత్నం (సవేర) వెంకటకృష్ణాపురం కాలనీ, అమలాపురం.



మామూలుగా ఆశారాజు (దీర్ఘకవిత)
రచన : ఆశారాజు; వెల : రు.30/-,
ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్, హైదరాబాద్, నవోదయ బుక్‌హౌస్, హైదరాబాద్, దిశ పుస్తక కేంద్రం, హైదరాబాద్

జాగృతి - జాతర నాటకం
రచన : సుఖమంచి కోటేశ్వరరావు; వెల : రు.30/-,
ప్రతులకు : సుఖమంచి కొటేశ్వరరావు, 4-1-154/2, భీమనవారిపేట, విజయవాడ

బెలూం గుహల ప్రవేశ ద్వారం

అబ్బురపరిచే బెలూం గుహలు



అందమైన అడవులకు, ప్రకృతి రమణీయతకు, పురాతన ఆలయాలకు, సిరులొలికించే, అందమైన గ్రానైట్లకు, హిందూ ముస్లిమ్‌లను ఒకే చోట కలిపే మసీదులకు, చారిత్రాత్మక కట్టడాలకు అద్భుత అందాలను తనలో ఇముడ్చుకున్న గుహలకు, అందమైన పక్షులు, వన్య ప్రాణులకు, పచ్చని పంట పొలాలకు, ఆనందాన్నిచ్చే పర్యాటక స్థలాలకు పెట్టింది పేరు 'కర్నూలు' జిల్లా...

రాకెట్ల వీరన్న

బెలూం గుహలు

ఆహ్లాదపరిచే చల్లదనం, కళ్లు మిరుమిట్లు గొలిపే కాంతులు, అబ్బురపరిచే అద్భుతాలు, సంభ్రమాశ్చర్యాలతో ముంచే సొరంగాలు, జాలువారే నీటిధారలు, ఇలా ఎన్నెన్నో అందాలను తనలో ఇముడ్చుకున్న అద్భుత అందాలగని 'బెలూం' గుహలు. "కొన్ని వందల సంవత్సరాల క్రితం అక్కడ భూ సొరంగాల్లో నీరు నాట్యం' చేసింది. కాలక్రమేణా ఆ జలప్రవాహం కాలగర్భంలో కలిసిపోయింది. తన ఆనవాళ్లుగా చిత్రవిచిత్రమైన రూపాల్ని మిగిల్చి వెళ్లింది. ఆ అపురూపమైన చిత్రాలే 'బెలూంగుహలు'. జిల్లా కేంద్రమైన కర్నూలుకు 110 కిలోమీటర్ల దూరంలో ఈ గుహలున్నాయి. కర్నూలు నుండి బనగానపల్లె మీదుగా, నంద్యాల నుండి కోవెలకుంట్ల మీదుగా, అనంతపురం నుండి తాడిపత్రి మీదుగా, కడప నుండి కోవెలకుంట్ల మీదుగా ఇక్కడికి చేరవచ్చు. సమీప రైల్వేస్టేషన్లు నంద్యాల, తాడిపత్రి, గుత్తి. ఈ బెలూంగుహలు బొర్రా గుహలకన్నా పొడవైనవి. విస్తారమైనవే కాక భారత ఉప ఖండంలోనే రెండవ పెద్ద గుహలు. ఈ బెలూం గుహలు 3.5 కిలోమీటర్ల పొడవు, 20 ఎకరాల వ్యాసార్థం, 110 అడుగుల లోతు కలిగి ఉన్నాయి. ఇక్కడి నుండి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న అహోబిళానికి, అరవై కిలోమీటర్ల దూరంలో ఉన్న గుత్తి కోటకు, 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న యాగంటికి సొరంగమార్గముందని ఇక్కడి ప్రజలు చెబుతారు.

రోళ్లపాడు పక్షి కేంద్రం

ప్రపంచంలోనే అరుదైన పక్షిగా చెప్పుకునే 'బట్టమేకపక్షి' సంరక్షణా కేంద్రం కర్నూలు జిల్లా మిడ్తూరు మండలంలోని 'రోళ్లపాడు' గ్రామంలో ఉంది. 1988లో 937 హెక్టార్లలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ అభయారణ్యంలో ఈ పక్షితో పాటు తోడేలు, నక్క, గుంటనక్క, కృష్ణజింక, కుందేలు, నేలనెమలి, కొండచిలువ, గుడ్లగూబ, బరటపిట్ట, రాతిపొలక, ఉడుము, కొరకంచలు ఉన్నాయి. ఈ పక్షి అడవుల్లో ఉండడానికి ఇష్టపడదు. విశాలమైన గడ్డి మైదానాల్లో ఉండాలంటే దీనికిష్టం. మన రాష్ట్రంలో మొత్తం 180కి మించి ఈ పక్షులు లేవు. దాదాపు 100 పక్షులు ఆ రోళ్లపాడు క్షేత్రంలో ఉండడం విశేషం. కర్నూలు నగరానికి 4 కిలోమీటర్ల దూరంలో ఈ కేంద్రం ఉంటుంది. చక్కటి బస్సు సౌకర్యం ఉంది.

కొండారెడ్డి బురుజు

నగర నడిబొడ్డున పటిష్టంగా, హుందాగా కనిపించే ఈ బురుజు కర్నూలుకు సింబల్‌గా వాడుతున్నారు. కర్నూలు అనగానే కొండారెడ్డి బురుజు గుర్తుకు వస్తుంది. శత్రువులు కందనవోలుపై దండెత్తి వస్తే ఈ బురుజుపై నుండి కాల్పులు జరిపేవారని చరిత్రకారులు చెబుతారు. ఈ బురుజు నుండి అలంపురానికి సొరంగమార్గం ఉందని చరిత్రాధారాలను బట్టి తెలుస్తోంది. కొండారెడ్డి అనే స్వాతంత్ర్య సమర యోధుణ్ణి దీనిలో బంధించినందున దీనికి "కొండారెడ్డి బురుజు" అని పేరు వచ్చింది. ఇప్పుడు ఇది సినిమా సెంటిమెంటుగా మారింది. అనేక సినిమాల షూటింగ్ ఇక్కడ జరుగుతోంది.

అహోబిళం

ఆహ్లాదాన్నిచ్చే అహోబిళం జిల్లా కేంద్రానికి దాదాపు 130 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. జిల్లాలోని ఆళ్లగడ్డ నుండి నిత్యం బస్సు సౌకర్యం ఉంది. దట్టమైన అడవులకు, జలపాతాలకు పెట్టింది పేరు. ఇక్కడ వెలసిన దేవుడు ఉగ్రనరసింహుడు. అరుదైన శిల్పాలు గల ఆలయం ఇది. ఇప్పుడు ఎక్కువగా తెలుగుచిత్ర పరిశ్రమను ఈ క్షేత్రం ఆకర్షిస్తోంది. అన్నమయ్య, నరసింహయ్య నాయుడు తదితర చిత్రాలకు ఇక్కడ రూపుదిద్దుకున్నాయి.

మంత్రాలయం

తుంగభద్ర నదీతీరాన వెలసిన ఈ క్షేత్రం అపురూపం. ఇక్కడ వెలసిన దేవుడు రాఘవేంద్రుడు. ఇక్కడ రాఘవేంద్రుడు సజీవసమాధి అయ్యాడు. ఎమ్మిగనూరుకు 25 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. చక్కటి బస్సు సౌకర్యం ఉంది. ఆదోని సమీప రైల్వేస్టేషన్.

ఖాదర్‌లింగా క్షేత్రం

హిందూముస్లింల సమైక్యతకు, సహజీవనానికి నిదర్శనం ఖాదర్‌లింగా క్షేత్రం. కౌతాళం మండల కేంద్రంలో ఉన్న ఈక్షేత్రం ఎంతోమంది హిందూ ముస్లింలను ఏకం చేస్తోంది. ఇక్కడికి ముస్లింలు ఎంత సంఖ్యలో వస్తారో అంతే మోతాదులో హిందువులు వస్తారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన శ్రీ ఖాదర్‌లింగా క్షేత్రానికి అమావాస్య రోజు ఆంధ్ర, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుండి అత్యధిక భక్తులు వస్తారు.

శిల్పగిరి

ప్రస్తుతం 'చిప్పగిరి'గా పిలువబడే గ్రామం శ్రీ కృష్ణదేవరాయల కాలంలో 'శిల్పగిరి'గా ఉండేది. ఇక్కడ 101 శివాలయాలు, 101 బావులు ఉన్నాయి. అయితే కరువు విలయతాండవం చేయడంతో 101 బావులు ఎండిపోయి, నీటికోసం చిప్పలతో గోకడంతో అది 'చిప్పగిరి'గా మారిపోయింది. ✦

కొండారెడ్డి బురుజు



భావిజీవితపు పునాది - భవితకు దిశానిర్దేశాలు అందించే అపురూపదశ బాల్యం. భావాలకు తగిన రీతిన రచనలు చేయడం ఒక సాహస కార్యమే ! అటువంటి సాహస క్రతువును సాగిస్తూ బాలల కోసం 32కుపైగా పుస్తకాలు రాయడమేగాక బాలల్లోని సృజనాత్మకశక్తిని వెలికితీసి రచయితలుగా తీర్చిదిద్దేందుకుగానూ బాలరచయితల శిక్షణాశిబిరాలు నిర్వహిస్తూ బాల రచయితలను ప్రోత్సహిస్తూ సహాయసహకారాలు అందిస్తూ నిరంతరం బాల సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న ఈ కృషీవలుని సేవలకు గుర్తింపుగా అనేక అవార్డులు, సన్మానాలు లభించినా 2003 సం॥పు పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయపు "బాలసాహిత్యపురస్కారం" లభించడం బాలసాహిత్యపు బంగారు భవిష్యత్తును చాటుతుంది.

బాల సాహితీ సేవకుడు - రెడ్డిరాఘవయ్య

అమ్మిన శ్రీనివాసరాజు

గుంటూరు జిల్లా తెనాలి వద్ద గల ప్యావవర్రు గ్రామంలో మహాలక్ష్మమ్మ-కృష్ణయ్య దంపతులకు 1 జూలై 1940 సంవత్సరంలో రెడ్డిరాఘవయ్య జన్మించారు. వృత్తిరీత్యా 1960 నుండి 1969 వరకూ బెంగుళూరులోని ఎయిర్‌క్రాఫ్ట్ డివిజన్‌లోనూ 1969 నుండి 2000 వరకూ హెచ్ఎఎల్ హైదరాబాద్ డివిజన్ ఎలక్ట్రానిక్‌శాఖలో ఇంజనీరుగా పని చేసి పదవీవిరమణ చేసి విశ్రాంతి జీవితం గడుపుతున్న ఈయన ప్రవృత్తి అంతా బాలసాహిత్యం కోసమే కేటాయించారు. 1955లో తొలిసారిగా వారు రాసిన బాలలకథ 'సలహా' విశాలాంధ్ర దినపత్రికలో 'చిన్నారిలోకం' శీర్షికలో ప్రచురించబడింది. అది మొదలు నేటి వరకూ నిరంతరంగా రాస్తూనే వున్నారు. ప్రస్తుతం "శాస్త్రం-శాస్త్రవేత్తలు" అనే ధారవాహిక రచన వారి కలం నుండి వెలువడి ఒక ప్రముఖ పత్రిక ద్వారా పాఠకులను వారంవారం పలకరిస్తోంది.

పురస్కారం పొందిన నేతాజీ

మహాపురుషుల జీవితాలు పిల్లలకు మార్గదర్శకాలు. ఆదర్శప్రాయమైన వారి జీవితఘట్టాలు పిల్లలకు అవసరం. నేతాజీగా పేర్గాంచిన సుభాష్‌చంద్రబోస్ స్వాతంత్ర్యోద్యమంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. ఆదర్శవంతమైన ఆయన జీవితంలోని సంఘటనలను ఏర్చికూర్చి అందించినతీరు ప్రశంసనీయంగా వుంది. చక్కని కథనంతో సాగిన ఈ బుల్లిపుస్తకం అందరినీ ఆసక్తిగా చదివిస్తోంది. సుభాష్ తండ్రి ఎప్పుడూ తన పనుల్లో తలమునకలుగా వుండేవాడు, తల్లికేమో ఇతర పిల్లలను చక్కబెట్టుకోవడంతోనే సరిపోయేది. అందువల్ల బాలసుభాష్ బాగోగులను ఒక పనిపిల్ల చూసుకునేది. ఆ పని అమ్మాయి బాలసుభాష్‌ను 'రాజా!' అని గారాబంగా పిలుస్తూ మచ్చిక చేసుకుంది. ఆమె ద్వారా పేదవారిని ప్రేమించే తత్వం చిన్నతనం నుండి సుభాష్‌కు అలవడింది. పేదవారిని ప్రేమించేతత్వం ఎలా అలవడింది అనే దానికి ఉదాహరణగా ఇంత చక్కగా చెప్పారంటే జీవితంలోని సంఘటనల ప్రభావం మనస్వభావంపై పడుతుందనడానికి ఇదో ఉదాహరణ. ఉన్నతమైన భావాలతో వున్న ఈ 'నేతాజీ సుభాష్ చంద్రబోస్ కథ' పుస్తకానికి గాను రాఘవయ్య గార్కి పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయపు బాలసాహిత్య పురస్కారం లభించడం ఆనందదాయకం.

శాస్త్రీయమైన, వైజ్ఞానికపరమైన విషయాలను సరళభాషలో కథ, వ్యాసాల రూపంలో రాయడమేగాక పిల్లల్ని ఆలోచింపజేసి వాళ్ల ప్రతిభను, ఆలోచనశక్తిని పదునుబెట్టుకోవడానికి చక్కని "పొడుపు కథలు" కూడా అందించారు. వ్యక్తికి పునాది బాల్యం కనుక ఆబాల్యంలో విశాలభావ బీజాలు పడితేనే ప్రగతి సాధ్యం. అందాలబాలలు - మందార మాలలు చక్కని చిక్కని పదబందాల పరిమళాలతో విరజిమ్మే పిల్లలపాలిట తేనె ఊటలో రాఘవయ్యగారి ప్రయోగవైచిత్రి సాక్షాత్కరిస్తుంది.

ఆకాశవాణిలో రాఘవయ్య రచనలు: బాల సాహితీ సేవకు గ్రంథాల రచనలే కాక అటు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ద్వారా అనేక కార్యక్రమాలు అందించారు. "21వ శతాబ్ధంలో బాలసాహిత్యం ఎలావెళుతుంది?" "గురుగోవింద్ సింగ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ మొదలైన ప్రసంగాలు అందించారు.

పాఠ్యగ్రంథాలు: వీరి రచనలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1వ తరగతి, 5వతరగతి తెలుగు వాచకంలోనూ స్థానం పొందాయి. అలాగే కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం వారు వీరి "చిట్టితల్లిపదాలు" అనే గేయం 4వ తరగతి తెలుగువాచకంలో పాఠ్యాంశంగా చేర్చుకున్నారు. ఈయన బాల మరియు బాలచంద్రిక అనే పిల్లలమాసపత్రికల నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించారు.

అవార్డులు: వీరు చేసిన బాల సాహితీ సేవలకు గుర్తింపుగా పలు పురస్కారాలు లభించాయి. 1973-74 సంవత్సరపు 18వ జాతీయ స్థాయి బాల సాహిత్య పురస్కారం ఈయన "గాలిలో ప్రయాణం" పుస్తకానికి లభించింది. 1979లో "సూక్ష్మజీవులు - వాటి నిరోధకులు" అన్న పుస్తకానికి కూడా బహుమతి లభించింది. ఊయల కమ్యూనికేషన్స్ వారు "బాల సాహితీ విభూషణ" "బాల సాహితీ సమితి - ఊయల కమ్యూనికేషన్స్ - సంయుక్తంగా "బాలసాహితీసామ్రాట్" బిరుదును 2000 సంవత్సరానికి మలయశ్రీ సాహితీ అవార్డును, 2002 సంవత్సరానికి సమతారావు సాహితీ పురస్కారాన్ని అందుకున్నారు. ఇక తాజాగా 2003 సంవత్సరపు పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయపు పురస్కారం అందుకుని మరింత రాణింపు సాధించారు.

ప్రస్తుతం బాలసాహిత్యపు ఆదరణ అంతంతమాత్రంగా వున్న సందర్భంలో దీనికి విశ్వవిద్యాలయ స్థాయిలో పురస్కారం అందించడం మంచి పరిణామం. ఆ ఖ్యాతి పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయానికే దక్కుతుంది. భవిష్యత్‌లో కూడా బాలసాహిత్యానికి బాలసాహితీవేత్తలకు ఇదే తరహాలో ఆదరణ కలిగించి ప్రోత్సహిస్తే విలువైన బాలసాహిత్యపు విలువలు పెరగడం తద్వారా సమాజంలో నైతిక విలువలు చేకూరతాయి. ✦

పాటలను పల్టీకొట్టించే వీరభద్రం



పి.విద్యాసాగర్

పాటను పాటలా పాడాలంటేనే ఎంతో సాధన చేయాలి.. దాని కోసం ఎంతో హోంవర్క్ కూడా చేయాలి.. కాని పాటను పాటలాగానే కాకుండా రంగస్థల పద్యంలా... బుర్రకథలా.. జానపద గేయంలా... భక్తిగీతంలా.. ఇలా అనేక ప్రక్రియల్లో పాడి ప్రేక్షకుల మన్ననలతో పాటు పలుబహుమతులను కూడా కైవసం చేసుకుంటున్న యువగాయకుడు వుద్దోజు వీరభద్రాచారి. 23యేళ్ల వీరభద్రాచారి నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామంలో ఓ నిరుపేద కుటుంబంలో జన్మించాడు. హైస్కూలు స్థాయిలోనే వేమన పద్యాలను చిత్రవిచిత్రంగా పాడి తన తోటి విద్యార్థులతోపాటు ఉపాధ్యాయుల ప్రశంసలు పొందాడు. హైస్కూలు స్థాయి పాటల పోటీల్లో అనేక బహుమతులు సంపాదించాడు. సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న వీరభద్రం పై ప్రజానాట్యమండలి కళాకారుడు కారుపోతుల అంజన్న దృష్టి పడింది. అప్పటి నుండి జిల్లాలో జరిగిన అనేక ప్రజానాట్య మండలి శిక్షణా కార్యక్రమాలకు అతన్ని తీసుకెళ్లి పాటల్లో శిక్షణ ఇప్పించారు. తర్వాత 1992లో భువనగిరిలో జరిగిన 'షాట్ 92'లో వీరభద్రం మెడకు ఎర్ర శాలువా వేసి చేతికి ఎర్రజెండా ఇచ్చి, పంచెకట్టి, కాళ్లకు గజ్జెలు కట్టి రౌండ్‌లో వదిలితే తన ఆటపాటలతో ప్రేక్షకులను వుర్రూతలూగించాడు. అదే సందర్భంలో ప్రదర్శించిన 'కురుక్షేత్రం' వీధినాటికలో తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించి పలువురు రాష్ట్ర కళాకారుల మెప్పు పొందాడు. అనంతరం 1993 సాక్షరతా మిషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన చదువు-వెలుగు కార్యక్రమంలో 14 యేళ్ల వీరభద్రం జాతాల్లో పాల్గొని ఎంతో మందిని తన హావభావాలతో చైతన్య పరిచాడు. హైస్కూలు స్థాయిలోనే 'కురుక్షేత్రం, మతిలేని మహారాజు, పల్లెసుద్దులు, హల్లాబోల్, గొర్రెలు తిరగబడతాయ్, వంటి వీధి నాటికలతో పాటు స్టేజీ నాటికలూ ప్రదర్శించారు. ఇప్పటి వరకూ కార్మికుల కష్టాలు, అక్షరాస్యత, సారావ్యతిరేక, భక్తి పాటలు 50కి పైగా రాశారు. పేరడీ సాంగ్స్ పాడటంలో కూడా వీరభద్రం దిట్ట. ఆర్టీసిపై ఉన్న ప్రేమను 'నువ్వంటే నాకిష్టం.. నీమనసంటే నాకిష్టం' అనే పేరడీలో ' బస్సంటే నాకిష్టం.. ఆర్టీసీ సంస్థంటే నాకిష్టం' అని ' సుఖమయమైన ప్రయాణమండీ.. ఖర్చు తక్కువ ప్రయాణమండీ..భద్రతకూ మారుపేరు.. ఆర్టీసీ బస్సండీ' అని ఆర్టీసీ ప్రత్యేకతలు చెప్పడమే కాకుండా ఆర్టీసీ సంస్థ నష్టాలకు ప్రభుత్వ విధానాలు ఎలా కారణమవుతున్నాయో కూడా తన పాటద్వారా తెలియ జేస్తాడు. బాల కార్మికులపై తను రాసిన పాట 'అయ్యా బడికీ పోతా ..నే బడికెళ్లి సదువుకుంటా.. నాతోటి వాల్లందరు బడికీ పోతావుంటే నాకెంతోబాధగా వుందయ్యా..నాకెంతో బాధగా ఉందయ్యా...' తన తండ్రి 'డబ్బులేనిదే ఈ లోకంలో సదువు కొనలేమని' చెబితే 'పేదవాడైన అంబేద్కర్ మేధావికాలేదా? చదువు పేదరికానికి అడ్డుకాదయ్యా..' అని తన కంఠం ద్వారా విన్న ఏ అయ్య మనసైనా ఇట్టే కరిగి పోద్ది. సారా వ్యతిరేక పాటల్లో 'అయ్యా సారాతాగొద్దు.. నా మాట విని సారతాగొద్దు' అని తండ్రిని బతిమిలాడే విధంగా రాసిన ఈ పాట విని ఏఒక్కరు సారా మానినా అతని కృషి ఫలించినట్లే. దేశ, రాష్ట్ర పరిస్థితులను వివరిస్తూ 'ఎటుచూసినా స్వార్థం, విద్రోహం, అవినీతి, అన్యాయం, క్షామం, మతతత్వం' వెన్నాడుతున్నాయని తన ఆవేదనను వెలిబుచ్చుతాడు. హైస్కూల్లో చదువుతున్నప్పుడు మండల స్థాయిలో నిర్వహించిన పాటల పోటీల్లో మూడు సార్లు బహుమతులు అందుకున్నాడు. ప్రస్తుతం సినీ సాహిత్యం అంటే గిట్టని వీరభద్రం 50కిపైగా ఘంటసాల పాటలను ఇట్టే ఆగకుండా పాడగలడు. డిగ్రీ పూర్తి చేసిన వీరభద్రం తల్లిదండ్రులపై ఆధారపడటం ఇష్టంలేక పై చదువులు చదివే ఆర్థిక స్థోమత లేక ప్రైయివేటు పాఠశాలలో 500రూపాయలకు దినమంతా బోధిస్తూ కాలం వెళ్లదీస్తున్నాడు. ✦

ముందస్తు

పల్లెల్ని దోపిడీ చేస్తున్న పట్టణాలు
అగ్రరాజ్యాల భోగాల
సిరుల పంటల్ని పండించుకుంటున్నాయి
బిచ్చగాళ్లను పారద్రోలి
బిల్‌క్లింటన్‌ను రప్పించుకుంటున్నాయి
ఐటీరంగాన్ని చూపించి
అభివృద్ధి చెందామంటున్నాయి
జాతీయ క్రీడలు ఆఫ్రో-ఆసియన్ ఆటలాడి
పసుపురంగుతో మెరుస్తున్నాయి

పల్లెలు పేదరికాన్ని మోస్తూ
ఆఫ్రికాఖండాన్ని తలపిస్తున్నాయి
పత్తిరైతుల ఆత్మహత్యల్లో
అగ్రస్థానాన్ని పొందుతున్నాయి
కరెంటుబిల్లుల షాకుల్తో
చీకటిగుహలుగా మారుతున్నాయి

మనిషిప్పుడు మనిషిగా లేడు
పల్లెగానో, పట్నంగానో చీలిపోయాడు
ఆత్మహత్యల్లోనో, అవినీతి కుంభకోణాల్లోనో
కూరుకుపోయాడు
ముందస్తు మాట చెవినపడగానే
ఇప్పుడిప్పుడే... మళ్ళీ తేరుకుంటున్నాడు

- జి.ఆర్.కుర్మే

ADVOCATE

న్యాయసలహాలు

న్యాయం కావాలి

నా వయస్సు 30 సంవత్సరాలు. నాకు పెళ్ళయ్యింది. ఒక పాప కూడా వుంది. పాప పుట్టిన 8వ ఏట నేను భయంతో మెంటల్ షాకుకు గురయ్యాను. నాకు మా వారే వైద్యం చేయించారు. మెంటల్ షాకు వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతుంది. నాకు ఇప్పుడు పూర్తిగా తగ్గిపోయింది. నన్ను మా వారు వదిలిపెట్టి రెండు సంవత్సరాలు అయ్యింది. ఇప్పుడు నేను మా అమ్మ వద్దనే ఉంటున్నాను. మాది కడు పేద కుటుంబం. మా అమ్మ కూలికి వెళ్లి మమ్మల్ని పోషిస్తోంది. నా పెళ్ళికి మా అమ్మ ఒక ఎకరం పొలం ఇచ్చింది. ఒక బంగారు గొలుసు చేయించింది. నా ఎకరం పొలం 85 వేలకి అమ్మి బ్యాంకులో వేసుకున్నాడు నా భర్త. నాకు పెద్ద ఆపరేషన్ చేయించాల్సి వస్తే నా గొలుసు అమ్మి చేయించాడు. పెళ్ళయ్యే నాటికి 50 వేలు అతని పేర అతని సొమ్ముగా బ్యాంకులో ఉంది. నా జబ్బుకి నా డబ్బంతా అయిపోయిందని అంటున్నారు. కాని నాకు జబ్బు వచ్చింది మొదలు ఇప్పటి వరకు వాడిన మెడిసిన్స్, ఎక్స్‌రే, బ్లడ్‌టెస్ట్‌లు అన్నీ భద్రంగా వున్నాయి. అన్నీ కలిపినా 10 వేలు అవుతాయి. నా డబ్బులో నాకు ఖర్చు పెట్టింది ఆపరేషన్‌కి గాని, మెంటల్‌షాకుకి గాని 20 వేలు వుంటాయి. నీవు నాకు వద్దు. నీ డబ్బు నీకే ఖర్చయిందని అంటున్నాడు. నా పరిస్థితి ఏమిటో వివరించగలరు. ఏమి చేస్తే నాకు న్యాయం చేకూరుతుందో తెలుపగలరు.

– ఎస్. కుమారి, గుంటూరు

మన సమాజంలో పెళ్ళప్పుడు, కష్టసుఖాల్లో కలిసి వుంటానని భార్యాభర్తలు ప్రమాణం చేస్తారు, కోర్టుల్లో విడాకుల కోసం తన భాగస్వామికి ఆరోగ్యం బాగా లేదని వేసే కేసుల్లో 90 శాతం కేసులు భార్యల ఆరోగ్యం బాగాలేదనే నెపంతో భర్తలే వేస్తారు. కాని భర్తల ఆరోగ్యం బాగా లేకున్నా భార్యలు సేవలు చేస్తారు. సహనంతో వారితోనే గడుపుతారు. ఆ సహనం భర్తలకెందుకు లేదో, ఎందుకు ఆలోచించరో వారికే తెలియాలి. మీ కేసులో మీరు మీ భర్తగారి వద్దకి వెళ్ళాలి అనుకుంటే 'రిస్టిట్యూషన్ ఆఫ్ కాంజుగల్ రైట్' అనే పిటిషన్ వేయండి, దాంతో పాటు మీకు, మీ పాపకు కూడా ఖర్చులకు గాను 'భరణం' పొందడానికి కూడా అవకాశం ఉంది. మీ వారి సంపాదన, ఆస్థి వివరాలతో మీరు ఆ పిటిషన్ వేయండి, మీ తల్లిగారి ఆర్థిక పరిస్థితి, బాగాలేకపోతే 'న్యాయ సహాయం కోసం' లీగల్ ఎయిడ్ వారిని సంప్రదించండి. మీ కోసం వారే ఫీజు ఇచ్చి న్యాయవాదిని నియమిస్తారు. మీ పొలం అమ్మిన సొమ్ము అతని ఖాతాలో ఉందని నిరూపించ గలిగితే మీరు ఆ సొమ్మును పొందగలుగుతారు.

నమ్మించి ఇల్లు రాయించుకున్నారు

మా అమ్మా నాన్నలకు ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్ళం. మా నాన్నగారు నాలుగు సంవత్సరాల క్రితం బందరులో ఒక స్థలం కొన్నారు. కొంత అక్క వాళ్ళ దగ్గర అప్పు చేసి మిగిలింది వాళ్ళ డబ్బుతో కొన్నారు. అక్క వాళ్ళ అప్పు తీర్చలేక, ఆ స్థలంలో సగ భాగం వాళ్ళకు రాశారు. మిగిలిన సగ భాగంలో ఇల్లు వేయాలనే కోరికతో బాంకులో లోను తీసుకుందామనుకొని వెళితే ఆ బాంకు మేనేజర్ మా నాన్నగారికి వయసు ఎక్కువ అవుతుంది. లోన్ అన్నయ్యకే ఇస్తామని అన్నారని అన్నయ్య నమ్మించి, ఆ స్థలం నాన్న పేరున ఉన్న దాన్ని అన్నయ్య పేరున రాయించేసుకున్నాడు. ఇల్లు కట్టారు. ఇప్పుడు అన్నయ్య, వదిన ఇద్దరూ ఇల్లు మాది మీరు బయటకు వెళ్ళండి అని అంటున్నారు. మా నాన్నగారికి 60 సంవత్సరాలు. ఈ వయసులో వాళ్ళు ఇల్లు వదిలి ఎక్కడకు వెళతారు. మా నాన్నగారికి, అన్నయ్యకు ఇద్దరూ చేసేది చేతి పనులే. మళ్ళీ ఆ స్థలం నాన్నగారికి వస్తుందా? ఏమి చేయాలి? ఆడపిల్లలకు ఏమైనా హక్కు ఉందా? మా తల్లిదండ్రులకు న్యాయం ఎలా జరుగుతుంది?

– సి. హెచ్. జ్యోతి, విజయవాడ

మీ నాన్న పేరున ఉన్నదానిని మీ అన్నయ్య పేరు మీదికి ఏ విధంగా బదిలీ అయ్యిందనేది రాయలేదు. సాధారణంగా కుటుంబ సభ్యుల మధ్య జరిగే లావాదేవీలకు, స్టాంప్‌డ్యూటీ తగ్గించుకోవడం కోసం 'బహుమతి'గా ఇచ్చినట్లు రాస్తుంటారు. మీ అన్నయ్యగారు కపట బుద్ధితో అలా రాయించుకుని ఉంటే మీ నాన్న కూడా కేసు వేయవచ్చు. ఇల్లు వదిలి వెళ్ళాల్సిన అవసరం వుండదు. ఒకవేళ మీ నాన్నగారు తన కుమారుడు ఇలా మోసగించాడని రుజువు చేయగలిగితే ఇల్లు మీ నాన్న గారికి వస్తుంది. దాంట్లో మీ నాన్నగారిని ఒప్పించి మీరు వాటా పొందవచ్చు. మీ నాన్నగారి స్వంత ఆస్థి అయితే ఆయన ఇష్ట ప్రకారం మీరు వాటా పొందవచ్చు.

డబ్బు కట్టకుండా సర్టిఫికెట్లు లభించవా?

మా బంధువులకు చెందిన అమ్మాయిని విజయవాడలోని ఒక స్వయం ప్రతిపత్తి గల మహిళా కళాశాలలో బి.ఎస్.సి.లో చేర్చారు. కొన్ని కారణాల వలన కాలేజీ మధ్యలో మాని వేసినది. వాళ్ళు సంవత్సరానికి చెల్లించవలసిన మొత్తం ఫీజు రు.9,000లు కట్టివేశారు. టి.సి. ఇతర సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగితే మిగిలిన 2 సంవత్సరాలకు కూడా ఫీజు కట్టవలసిందే అని చెబుతున్నారు. ఎన్నిసార్లు అడిగినా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. నగరంలోని ఇతర కాలేజీ వాళ్ళు మొదటి సంవత్సరానికి మాత్రమే ఫీజు కట్టించుకొని కావలసిన వారికి సర్టిఫికెట్లు ఇస్తున్నారు. వాళ్ళు మాత్రం వ్యాపరం చేస్తున్నారు. కాలేజీలో చేరేటప్పుడు మాత్రమే. ఈ విధంగా మధ్యలో మానివేస్తే డబ్బు కట్టాలని చెప్పలేదు. మీకు తెలిసినంత వరకు డబ్బులు కట్టవలసిన పనిలేదని చాలా మంది టీచర్స్ చెప్పారు. ఈ కాలేజీ వాళ్ళు మాత్రమే కట్టాల్సిందే అని అంటున్నారు. డబ్బులు కట్టకుండా సర్టిఫికెట్లు ఎట్లా తీసుకోవాలి. ఒక సంవత్సరం మధ్యలో కాని, చివరి వరకు చదివి మానివేస్తే మిగిలిన 2 సంవత్సరాల ఫీజు కట్టాలని గవర్నమెంటు నిబంధన ఏమైనా వుందా?

– టి.రమేష్, విజయవాడ.

కచ్చితంగా మొత్తం మూడు సంవత్సరాలు ఆ కాలేజీలోనే చదవాలని గాని, చదవకున్నా మిగతా రెండు సంవత్సరాలకు ఫీజు కట్టాలని గాని చట్టంలో ఎక్కడా అలాంటి నిబంధనలు లేవు. ప్రయివేటు విద్యా సంస్థలు విద్యని వ్యాపారంగా మలచి ఇలాంటి నిబంధనలు వారికి వారే నిర్ణయించుకుంటారు. మీకు సర్టిఫికెట్లు ఇవ్వకుంటే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వండి. సంబంధిత యూనివర్సిటీ (యు.జి.సి.) వారికి మీ సమస్యను వివరిస్తూ లేఖ రాయండి.

గుండ్లపల్లి లక్ష్మీనరసింహారావు, హైకోర్టు న్యాయవాది

రుచి

కావలసిన వస్తువులు:

కాకరకాయలు	10
కారం	1 టేబుల్ స్పూన్
ఉప్పు	తగినంత
పసుపు	చిటికెడు

కాకరకాయ ఒరుగులు

చేసే విధానం: కాకరకాయలను ముందు శుభ్రంగా కడిగి తుడుచుకోవాలి. వాటిని చక్రాలుగా గానీ మరేవిధంగానైనా ముక్కలుగా చేసుకోవాలి. వాటిలో కారం, ఉప్పు, పసుపు వేసి బాగా కలపాలి. కారం, ఉప్పూ ఎక్కువ తినేవారు అదనంగా కలుపుకోవచ్చు. వీటిని ఎండలో బాగా ఎండనివ్వాలి. వీటిని పొడిగా వున్న సీసాల్లోగానీ, ప్లాస్టిక్ డబ్బాల్లోగాని నిల్వ చేసుకోవాలి. మనం కావాల్సినప్పుడల్లా వీటిని వడియాల మాదిరి వేపుకొని తినొచ్చు. పప్పు, పప్పుచారు వంటి వాటిల్లో వడియాల మాదిరి ఉపయోగించుకోవచ్చు. తినడానికి చాలా బాగుంటాయి. ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

ఆలు చిప్స్

కావలసిన వస్తువులు:

బంగాళాదుంపలు	1 కిలో
కారం	1 టేబుల్ స్పూన్
ఉప్పు	తగినంత
పసుపు	ఒకటి స్పూన్

తయారుచేయు విధానం: బంగాళా దుంపలను ముందు శుభ్రంగా కడిగి తుడుచుకోవాలి. వాటిని చక్రాలు మాదిరి ముక్కలుగా చేసుకోవాలి. ముక్కలు మునిగే అన్ని నీళ్లు తీసుకొచ్చి అందులో కొంచె ఉప్పు వేయాలి. వాటిని బాగా కళాపెళా కాగనిచ్చి ముక్కలు, కారం, ఉప్పూ, పసుపు అందులో వేయాలి. వాటిని వెంటనే చిల్లుల గిన్నెలో గానీ, నీరు మొత్తం పోయేలాగా ఒంపుకోవాలి. వీటిని ఎండలో బాగా ఎండనివ్వాలి. ఇలా రెండుమూడురోజులు వాటిలో తేమ పోయి వడియాల్లా ఎండలో పెట్టాలి. వీటిని పొడిగా వున్న సీసాల్లోగానీ, ప్లాస్టిక్ డబ్బాల్లోగాని నిల్వ చేసుకోవాలి. మనం కావాల్సినప్పుడల్లా వీటిని వడియాల మాదిరి వేపుకొని తినవచ్చు. కారం, ఉప్పూ ఎక్కువ తినేవారు అదనంగా కలుపుకోవచ్చు. పప్పు, పప్పుచారు వంటి వాటిల్లో వడియాల మాదిరి తినొచ్చు. రుచికి చాలా బాగుంటాయి.

శుభవార్త



ఎన్నికల

ప్రింటింగ్ ప్రచార సామాగ్రి కొరకు చూస్తున్నారా ?

తెలుగుదేశం   కాంగ్రెస్

టి.ఆర్.ఎస్.   బి.జె.పి.

సి.పి.ఐ.   సి.పి.ఐ.(యం)

పోస్టర్ నుండి పోల్ స్లిప్స్ వరకూ అన్ని రకముల ప్రింటింగ్ ప్రచార సామాగ్రి ఒకే చోట లభించును.

ప్రజాశక్తి

డైలీ ప్రింటింగ్ ప్రెస్

గత 20 సం॥లుగా ప్రింటింగ్ రంగంలో ప్రముఖ స్థానం సాధించిన "ప్రజాశక్తి" డైలీ ప్రింటింగ్ ప్రెస్" ప్రచార ప్రింటింగ్ సామాగ్రి సప్లై చేయుటకు మీ ముందుకు వస్తున్నది.

ప్రతి మండలంలో ప్రతినిధి గల ఏకైక ప్రింటింగ్ ప్రెస్ – ప్రజాశక్తి. ఆర్డర్స్ తీసుకోవడం నుండి ప్రింటింగ్ మెటీరియల్ మీ ముంగిట చేర్చే వరకూ మా ప్రతినిధిది పూర్తి బాధ్యత. దూర ప్రయాణాల బాధలేదు. దళారీల సమస్య లేదు. డిజైనింగ్ కోసం, ఫిల్ముల కోసం, ప్రెస్‌ల కోసం వెదుకులాట లేదు. తక్కువ సమయంలో సరసమైన ధరలతో క్వాలిటీ ప్రింటింగ్ ప్రచార సామాగ్రి పొందండి. మీ విజయాన్ని సుస్థిరం చేసుకోండి.

వివరములకు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్

1-1-60/2, ఎం.బి.భవన్, ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.

ఫోన్: 27660502, 27616284, 27605446. ఫ్యాక్స్: 27639921. సెల్: 98485 32372, 98481 23545